నిన్న ఒక పెద్దాయన మాట్లాడుతూ ఈ దేశం ఒక పది సంవత్సరాల్లో ప్రపంచంలోనే బాగా డెవలప్ అయ్యే దేశంగా మారబోతుందని చెప్పారు. అట్లాగే ఈ దేశం చాలా గొప్ప దేశంగా అనేక దేశాలతో పోటీ పడేస్థాయికి పోతుందని చెప్పారు. కాని వాస్తవానికి ఏదయితే ఉత్పత్తి శక్తి వుందో, ఏదయితే ఈ సమాజంలో పని చేసే గ్రూప్ వుందో ఆ గ్రూప్ మొత్తం ఈ వ్యాధి వలన నిర్వీర్యమై పోయే పరిస్థితి ఏర్పడబోయే ప్రమాదముందన్న విషయాన్ని పెద్దలు గట్టిగా ఆలోచించుకోవాలి. ఎందుకంటే రాజకీయ నాయకత్వం మానవ సమూహంలో అగ్రనాయకత్వం అయినందువల్ల, రాజకీయ నాయకత్వం జనబాహుళ్యాన్ని కదిలించగలిగినందువల్ల, రాజకీయ నాయకులు కచ్చితంగా ఒక స్ట్రాంగ్ పొలిటికల్ విల్ అండ్ కమిట్‌మెంట్‌ను తీసుకొచ్చే సమయం ఆసన్నమైంది. ఇక్కడ ఇంకొక చిన్న పాయింట్ చెప్పదలచుకున్నాను. పెద్దలు ఆంధ్రప్రదేశ్‌లో ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ ఆఫ్ సెక్స్ వయసును లెక్క వేశారు. అలా లెక్క వేసినప్పుడు మినిమం ఏజ్ గ్రూప్ 12 సంవత్సరాలుగా, మీన్ ఏజ్ గ్రూప్ 19 సంవత్సరాలుగా నోట్ చేయబడింది. ఈ విషయాలన్నీ మనకు బాధాకరంగానే వుండవచ్చు. ఎందుకంటే ప్రతి ఐదు మంది మగవారిలో ఒకరికి ఎక్స్‌ట్రా మ్యారిటల్ కాంటాక్ట్స్ వున్నాయని స్టడీస్ చెప్పాయి. అంతే కాకుండా నాన్ రెగ్యులర్ పార్ట్‌నర్‌ని కలిగివున్న అనేక మందిలో కేవలం 20 శాతం మంది మాత్రమే కండోమ్స్ యూజ్ చేస్తున్నట్లు లెక్కలు బయటపెట్టాయి. ఇవన్నీ రేఖామాత్రంగా పరిశీలిస్తే ఈ ఎయిడ్స్ ఉధృతి వలన మరణాల సంఖ్య ఏవిధంగా పెరిగే అవకాశముందో మన కళ్లముందు సాక్షాత్కరిస్తుంది. అందువల్ల దీనిని మనం గట్టిగా, సీరియస్‌గా ఆలోచించాలి. మనం ఈ వ్యాధి గురించి అనేక ర్యాలీలు, ప్రోగ్రాములు చేస్తున్నాము. ఒక స్టడీ కూడా జరిగింది. ఆ స్టడీ ఏమి చెబుతుందంటే 20 సంవత్సరాల తరువాత కూడా బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాలలోని రూరల్ వుమెన్‌కు ఇప్పటికి కూడా ఎయిడ్స్ గురించి సరియైన అవగాహన లేదని, ఆంధ్ర ప్రదేశ్‌లో కేవలం 20 శాతం మంది ప్రజానీకానికి మాత్రమే ఎయిడ్స్ గురించి అవగాహన వుందని తెలుస్తోంది. కాబట్టి ఎయిడ్స్ గురించి గట్టిగా మాట్లాడవలసిన సమయం ఆసన్నమైందని గుర్తు తెచ్చుకుందాము.

స్నేహితులారా, ప్రివెన్షన్ గురించి లేక క్యూర్ గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దయెత్తున వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రచారం చేయడమే కాక ఆ ప్రగతిని పరిశీలించే ప్రయత్నాలు చేస్తూనే వున్నాయి. కాకపోతే ప్రతి రోజూ ఆంధ్రప్రదేశ్‌లో గత పది సంవత్సరాల్లో అనేక వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అనేక వందల ఎన్ జి ఓస్ తో మొత్తం సిస్టం యావత్తూ పనిచేస్తున్నప్పటికీ మన రాష్ట్రం మూడవ స్థానం నుండి ఒకటవ స్థానానికి ఎగబ్రాకే పరిస్థితి వచ్చిందంటే ఎక్కడ శ్లాక్‌నెస్ వుందో మనం గమనించాల్సిన అవసరముందని గుర్తు చేస్తూ ఈ కార్యక్రమాన్ని కూడా అన్ని కార్యక్రమాలలాగానే ఆశామాషీగా కొనసాగిస్తున్నారేమోనన్న అనుమానం వస్తుంది. 15 సంవత్సరాల విస్తృతమైన ప్రచారం తరువాత కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎయిడ్స్‌కు ప్రధానమైన కేంద్రంగా మారబోతుందంటే, 15 సంవత్సరాల నుండి 24 సంవత్సరాల లోపు పిల్లలు అంటే ఈ రాష్ట్ర

జనాభాలో దాదాపు 2 శాతం నుండి 3 శాతం వరకు ప్రజలు మరణించబోయే ప్రమాదముందన్న లెక్క వుంది. బయటికి వచ్చిన కేసుల పరిస్థితి ఇలా వుంటే సబ్ క్లినికల్ కేసులు పది వుంటాయని లెక్క వేసుకుంటే ఈ రాష్ట్రంలో రీ ప్రొడక్షన్ చేయగలిగిన, ప్రొడక్టివిటీ కలిగిన ఒక తరం యావత్తూ ఏమాత్రం ఈ భూమి మీద కనపడకుండా పోయే పరిస్థితి తలెత్తుతుంది.

మ 12.00

కనుక సీరియస్‌గా ఆలోచించాలి. సైంటిఫిక్‌గా దీన్ని ఎలా క్యూర్ చేయాలని చెప్పి ఆలోచించి 2007 నాటికి దీని గ్రోత్‌ను జీరో శాతానికి తీసుకరావడానికి గవర్నమెంట్ ఇప్పటికే ప్లాన్ చేసింది. కాని నాకు కనిపించింది ఒక్కటే, ఒక స్ట్రాంగ్ విల్ లేకపోవడం, దీనికున్న మారణ శక్తిని సరిగా అంచనా వేయకపోవడం . రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రత్యక్షంగా ఒక కోటి , పరోక్షంగా మరొక కోటి మంది మరణిస్తే, ఒక్క ఎయిడ్స్ వ్యాధి వల్ల ఇప్పటికే రెండు కోట్ల మంది మరణించారు. గడచిన సంవత్సరంలో భారతదేశంలో మూడు లక్షల మంది చనిపోయిన విషయాన్ని గుర్తు తెచ్చుకుందాం . స్నేహితులారా, మీకు వినయపూర్వకంగా మనవి చేసేదొక్కటే. దీన్ని ఇలాగే కొనసాగిస్తే ఏదో ఒక రోజు మానవ జాతి కూడా అంతరించిపోయిన జీవుల జాబితాలో చేర్చబడుతుంది. ప్రభుత్వానికి ఈ సభ ద్వారా రెండు విషయాలు చెప్పదలుచుకున్నాను. పిహెచ్‌సి లెవెల్‌లో ఎయిడ్స్ డెటెక్షన్, ట్రీట్‌మెంట్ అంటే యాంటీ రిట్రోవైరల్ ట్రీట్‌మెంటుకు అవకాశం కల్పించాలి. మీడియాపై, కమ్యూనికేషన్ రంగంపై ప్రభుత్వానికి స్పష్టమైన నియంత్రణ వుండాలి. ఈనాటి సినిమాలను గమనిస్తే, ఒక్కటి కూడా మోరల్ వ్యాల్యూస్, సాంఘిక జీవనం, దేశాన్ని ప్రతిబింబించే విధంగా లేవు. ఒకప్పుడు చెత్త సినిమాలుగా పరిగణించబడ్డవి ఈనాడు 'ఎ' క్లాస్ సినిమాలుగా బయటకు వస్తున్నాయి. నవలలు గాని, సైబర్‌కేఫ్‌లు గాని మానవుల్లో పశు కోరికను రగిల్చేవిగా వున్నాయి. 15 నుంచి 19 సంవత్సరాల చిన్న పిల్లలను – what is the reason for participating in the sex అని అడిగితే , వారు చెప్పిందేమంటే – ఎలా ఉంటుందో తెలుసుకోవాలని కొంతమంది చెబితే, for the sake of fun అని కొంత మంది చెప్పడం జరిగింది. అందులో 40 శాతం మంది for the sake of fun అని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకుందాం . ఈ వాస్తవ పరిస్థితులను మనం గమనంలోకి తీసుకోవాలి. ఎయిడ్స్ ఒక సెక్సువల్ ట్రాన్స్‌మిషన్ ద్వారానే ఎక్కువగా వస్తుంది, లైంగిక కార్యకలాపాల ద్వారానే ఇప్పటికీ 82 శాతం వరకు స్ప్రెడ్ అవుతోంది. పెద్దలారా! మహిళల సంక్షేమం గురించి ఇక్కడ మనమందరమూ మాట్లాడుకుంటుంటాం . మహిళల సంక్షేమం ఎంతమంటుకుందో మనకు తెలుసు . ఎయిడ్స్ వల్ల అత్యంత త్వరగా వ్యాధిగ్రస్తులై మరణించే వాళ్లలో మహిళలే ముందుంటారు. అంతేగాకుండా ఇక్కడ ఒక అపోహ కూడా వుంది, సెక్స్ వర్కర్స్ ఎక్కువగా ఎయిడ్స్‌ను వ్యాప్తి చేస్తున్నారని. Female partner is able to spread only half per cent, కాని రెండింతలు మగవాడు స్ప్రెడ్ చేస్తాడు. Because the vaginal secretions have minimum number of virus, but the semen has a very strong dose of virus అనే విషయాన్ని గుర్తుకు తెచ్చుకుందాం . ఏదేమైనప్పటికీ, మానవ సమాజాన్ని, మానవ సమూహాలను మరణం వైపు తీసుకెడుతున్న ఈ జబ్బు పట్ల పొలిటికల్ కమిట్‌మెంటు, పొలిటికల్ విల్ పెట్టవలసిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే, రాజకీయ అధికారమే, రాజకీయ నేతృత్వమే అంతిమంగా మానవ సమాజానికి దోహదపడేది. కాబట్టి ఆ నాయకత్వాన్ని తీసుకోవడానికి అందరూ సంసిద్ధులు కావాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు): Speaker Sir, thank you very much for having given me this opportunity to share my impressions with you as well as honourable Members of this House. ఎయిడ్స్ అవేర్‌నెస్ చాలా ముఖ్యమైన సమస్య . దురదృష్టవశాత్తు దీన్ని చాలా మంది ఎక్కువగా అర్థం చేసుకోవడం లేదు. అందరూ అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీని ప్రాముఖ్యతను వినడమే తప్ప ఎవ్వరూ కూడా లోతుగా ఆలోచించడం లేదు. ఎందుకు దీన్ని మనం అర్థం చేసుకోవాలి, ఎందుకు లోతుగా అధ్యయనం చేయాలనే విషయాన్ని ఆలోచిస్తే, ఎయిడ్స్ తగ్గడానికి ఇప్పటి వరకూ ఎక్కడా కూడా మందు లేనేలేదు. నివారణ ఒక్కటే దీనికి మార్గం . అందుచేత ఎయిడ్స్ అవేర్‌నెస్ విషయంలో ఖచ్చితంగా రాజీలేని పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. గవర్నమెంటు తర

పున మనం ఒక ప్రణాళిక తయారుచేసుకోవాలి. ప్రజలకు వ్యాధిపట్ల అవగాహన కలుగజేయాలి, ప్రజల్లో చైతన్యం తీసుకరావలసిన అవసరం చాలా వుంది. దీని ఇంపార్టెన్స్ ఏమిటి, ఇన్సిడెన్స్ ఏమిటి, ఎలా ట్రాన్స్‌మిట్ అయింది, దీనికి హిస్టరీ ఏమిటి అనేది మీ అందరికీ అర్థమయ్యేలా చాలా క్లుప్తంగా చెప్పదలుచుకున్నాను.

ఎయిడ్స్ ప్రభావానికి సంబంధించి మనం నాలుగు విషయాలు ఆలోచించాలి. ఒకటి – పర్సనల్‌గా ఆలోచించాలి. హెచ్ ఐవి సోకిన వ్యక్తి ఆరోగ్యం ఏడెనిమిది సంవత్సరాలలో పూర్తిగా దెబ్బతినే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. ఆ రకంగా పర్సనల్‌గా చాలా కోల్పోవడం జరుగుతుంది. అలాగే ఫ్యామిలీ విషయం తీసుకుంటే, తనకే గాకుండా స్పౌస్‌కు కూడా 70 శాతం వచ్చే అవకాశం వుంది. భార్యాభర్త, పిల్లలున్న కుటుంబంలో ఎవరైతే ఎక్కువగా సంపాదిస్తున్నారో వారికి ఎయిడ్స్ వచ్చినపుడు ఫైనాన్షియల్‌గా మొత్తం ఫ్యామిలీ అంతా క్రిపుల్ అవుతుంది. సోషియల్ యాక్టివిటీ తీసుకుంటే – సోషియల్ వ్యాల్యూస్ చాలా తగ్గుతాయి, సోషియల్‌గా ఎక్కువ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఎయిడ్స్ అన్నది నేషనల్ కలామిటీ. ఎందుకంటే ప్రొడక్టివిటీ చాలా తగ్గిపోతుంది. మనమంతా ఏమనుకుంటున్నామంటే Between 2020 - 2025, India is going to become one of the strongest countries in the world అని అనుకుంటున్నాం . దీనికి ముఖ్యమైన కారణమేమంటే ఈరోజు మన దేశంలో 54 శాతం యంగ్ జనరేషన్ ఉంది. వీళ్లందరూ యాక్టువల్‌గా ప్రొడక్టివ్ యాక్టివిటీకి వచ్చినట్లయితే ఈ దేశం చాలా బలంగా తయారవుతుంది. ఇటువంటి ప్రొడక్టివ్ జనరేషన్ ఎయిడ్స్ వల్ల సఫర్ అయితే మన దేశం యొక్క ఉత్పాదక శక్తి తగ్గిపోతుంది. ఆవిధంగా నేషనల్‌గా చాలా సమస్యలు వస్తాయి. It has become a global problem. ఈరోజు ప్రపంచ దేశాల మధ్య రాకపోకలు ఎక్కువయ్యాయి. చదువు గురించి ఆయా దేశాలకు వెళుతున్నారు. అందుచేత It is growing as international problem. కావున ఇటువంటి threat ఉన్నందున దీని గురించి జాగ్రత్తగా, సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఇన్సిడెన్స్ గురించి డా. శైలజానాథ్‌గారు ఇంతకు ముందు చెప్పారు. గ్లోబల్‌గా ఈరోజు 42 మిలియన్ల మంది ఈ వ్యాధి మూలంగా సఫర్ అవుతున్నారు. ఇండియాను తీసుకుంటే 53 లక్షల మంది సఫర్ అవుతున్నారు. గవర్నమెంటు లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 5లక్షల మంది, నా లెక్కల ప్రకారమైతే సుమారుగా 20 లక్షల మంది ఈ ఎయిడ్స్ వల్ల సఫర్ అవుతున్నారు. ఎయిడ్స్ విషయంలో మొన్నటి వరకు మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండేది. కాని దురదృష్టవశాత్తు ఈరోజు మన రాష్ట్రం మహారాష్ట్రను బీటవుట్ చేస్తోంది. మన ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఎయిడ్స్ విషయంలో ముందున్నాయి. దురదృష్టవశాత్తు ప్రతిరోజూ 14వేల కొత్త ఎయిడ్స్ కేసులు రిపోర్టు అవుతున్నాయి. ఇందులో రెండు వేల మంది 15 ఏళ్ల వయసు లోపు పిల్లలే సఫర్ అవుతున్నారు. అంతేగాకుండా 15 –24 ఏళ్ల మధ్యలో ఉన్న ఆరువేల మంది సఫర్ అవుతున్నారు. 14వేల మందిలో సుమారుగా 8వేల మంది ఇంకా వారి జీవితంలో సంపాదించుకునే స్థాయికి రాకముందే ఈ వ్యాధి వల్ల సఫర్ అవుతున్నారు. అంటే ఈ వ్యాధి రాష్ట్రంలో ఎంత ఉధృతంగా ఉందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. మరొక దురదృష్టకరమైన విషయమేమంటే, గర్భిణీ స్త్రీలలో ఈ ఎయిడ్స్ ఒక శాతం కంటే ఎక్కువగానే ఉంది. If any disease exceeds one per cent, అది నేషనల్ ఎమర్జన్సీ క్రింద డిక్లేర్ అవుతుంది. ఈరోజు మన రాష్ట్రం almost 2% కు వచ్చింది. అంటే దీన్ని ఖచ్చితంగా నేషనల్ ఎమర్జన్సీ క్రింద అందరూ పరిగణించవలసిన అవసరం వుంది. ఇటీవల వచ్చిన గణాంక వివరాల ప్రకారం, పెళ్లి కంటే ముందే సెక్స్ అనుభవం ఉన్న మగవారు 20 శాతం, మహిళల్లో out of marriage contacts 7శాతం ఉన్నట్లు తేలింది. ట్రాన్స్‌మిషన్ విషయం ఇంచుమించు అందరికీ ఐడియా ఉంది. మీ ఇంట్రెస్ట్ కొద్ది ఒక చిన్న హిస్టారికల్ యాస్పెక్ట్ ఒకటి చెబుతాను. ఎయిడ్స్‌ను అమెరికా మరియు ఫ్రాన్స్‌కు చెందిన ఇద్దరు సైంటిస్టులు కనుక్కోవడం జరిగింది. ఒక రోజు రాత్రి ఎనిమిది గంటలకు సైంటిస్ట్ రాబర్ట్ ఫ్రాన్స్ నుంచి వచ్చిన సైంటిస్టుకు ఆ ప్రయోగాన్ని అప్పజెబుతూ, అమెరికా అని వ్రాసిపెట్టి అమెరికా అని వ్రాసిపెట్టి ఇంటికి వెళతాడు. అతను early morning virus ను recognize చేస్తాడు, చేసి ఎవరికీ చెప్పకుండా తానే ప్రెస్ రిపోర్టు ఇవ్వడం జరుగుతుంది. దాని మీద అమెరికా, ఫ్రెంచ్ దేశాల మధ్య పెద్ద diplomatic war జరిగి almost వారి రిలేషన్స్ విడిపోయే స్టేజీకి వెళ్తుంది.
మ.12.10

(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం లేదు. దీనిలో ప్రతి ఏజ్ వారిని కన్సిడర్ చేయవలసిన అవసరం ఉంది. సీనియర్ సిటిజన్సు ఈ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో పాల్గొని వారు ప్రమోటర్సుగా పనిచేయాలి. మిడిల్ ఏజ్ వారిని తీసుకుంటే వారిని ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. Because sexual urge is a natural instinct వారిని వద్దు వద్దని అనడం కంటే వారిని ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. అందుచేత ఎబిసి అని చెప్పాలి. A means Abstinence, B means Be faithful to life partner, C means Consistent and correct use of condom . ఎడొలసెంట్ గ్రూప్‌లో ప్రివెన్షన్ ఈజ్ మోర్ ఇంపార్టెంట్ అని చెప్పారు. వారికి మూడు విధాలుగా చెప్పాలి. Either you listen or you learn and live. దీనిలో చాలామంది ఎన్‌జిఒ ఆర్గనైజేషన్సు పార్టిసిపేట్ చేసే వాళ్లు అందరూ పిల్లలకు 9వ, 10వ తరగతుల నుండి దీని గురించి ఎడ్యుకేషన్‌లో చెప్పాలనే అభిప్రాయంలో ఉన్నారు. అవేర్‌నెస్ ఒకటే కాకుండా education is more important. కౌన్సిలింగ్ చాలా ముఖ్యం . ఎయిడ్సు అవేర్‌నెస్ క్యాంప్సు పెడితే అయిపోతుందని అంటున్నారు. ఆ విధంగా లెక్కలు చూపిస్తున్నారు. కాని ఎవరూ వినడం లేదు. హైస్కూల్సులో, కాలేజీలలో బేసిక్ ఎడ్యుకేషన్ గురించి, సెక్స్ ఎడ్యుకేషన్ గురించి క్లాస్‌లలో టాపిక్‌లో కాని, ఎస్సే రైటింగ్‌లో గాని, డ్రాయింగ్ కాంపిటీషన్ పెట్టవలసిన అవసరం ఉంది. Spreading of information is more important. Transformation of mind is also important. ఇవి రెండూ ఎఫెక్టివ్‌గా జరగడం లేదు. ఒక కాలేజీలో వెయ్యి మంది పిల్లలను కూర్చో పెట్టి ఎవరైనా ఒకరు ఆఫ్ యాన్ అవర్ మాట్లాడితే ఎవరికీ దీని మీద అవగాహన కలగడం లేదు. దీనిలో 50 మందికి ట్రెయినింగ్ ఇచ్చి let each man go and train another 50 members. Training or awareness is important. అలా చేస్తే 50 మంది సభ్యులతో స్టార్ట్ చేస్తే అది డెఫినెట్‌గా కొన్ని కోట్ల మందికి అవగాహన కలిగే అవకాశం ఉంటుంది. మన 8 కోట్ల పాపులేషన్‌లో 4 కోట్ల మంది సెక్సువల్ యాక్టివ్ పీపుల్. వారికి మెసేజ్ సరిగా వెళ్లకపోతే చాలా కాలం తరువాత మనం చాలా బాధ పడవలసిన అవకాశం ఎక్కువ ఉంటుంది. డాక్టర్లు, పేరామెడికల్ స్టాఫ్, నర్సులు, టీచర్సు, ఎన్‌జిఒ ఆర్గనైజేషన్సు, బిజినెస్ బ్యూరోక్రట్సు, పొలిటీషియన్సు అవేర్‌నెస్ కల్పించే కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే ఈ మెసేజ్ చాలా ఫాస్ట్‌గా స్ప్రెడ్ అవుతుంది. వరల్డ్ ఎయిడ్స్ డే రోజున ఎయిడ్స్ గురించి మాట్లాడితే సరిపోదు. ప్రతి కాలేజీలో , స్కూల్సులో ఎక్కడైనా ప్రతి వారం దీని గురించి ఐదు నిమిషాలు మాట్లాడితే మెసేజ్ కరెక్ట్‌గా వెళుతుందని అనుకుంటున్నాను. స్క్రీనింగ్ చాలా ఇంపార్టెంట్. ఐడెంటిఫికేషన్ ఆఫ్ స్ప్రెడ్డింగ్ ఏరియాస్ అందరికీ తెలిసిందే. నేషనల్ హైవేస్, ఎలాంగ్ సీ కోస్ట్‌లలో ఎక్కువగా స్ప్రెడ్ అవుతుందని అంచనా. The problem of commercial sex workers is one of the most prevalent things as also STD clinics. ఈ నాలిగింటి సంగతి అందరికి తెలుసు. దీని గురించి అందరూ లోతుగా ఆలోచించాలి. Avoid provocative methods. విచ్చలవిడి ధోరణితో ఉన్న సినిమాలు, అసహ్యంగా ఉన్న వాల్‌పోస్టర్లు, సైబర్ కేఫ్‌లు, నైట్ క్లబ్బు ఫ్యాషన్సులో వెకిలి పోకడలు, ఎమ్‌టివి ఛానల్సులో పిల్లలను రెచ్చగొట్టే విధానం ఎక్కువగా ఉంటుంది. సోషల్ వాల్యూస్ తగ్గిపోతున్నాయి. ఈ ప్రొవకేటివ్ మెథడ్సును అవైడ్ చేయాలి. లేదంటే ఎయిడ్సును కంట్రోల్ చేయడం చాలా కష్టమవుతుంది. దీనికి సంబంధించి ట్రీట్‌మెంట్ లేదు. అప్పట్లో కొన్ని డ్రగ్సు నెలకు రు.5 వేల వరకు ఉన్నాయి. ఇప్పుడు రు.1000ల డ్రగ్సు కూడా వచ్చాయి. కాని అదొక్కటే సరిపోదు. పేషెంట్ యొక్క డైట్ విషయంలో, డ్రగ్స్ విషయంలో చక్కగా చెబితే బాగుంటుంది. చాలామందికి ఎయిడ్సు ఉందని తెలియదు. సర్జరీకి ఫస్టు టైమ్ వచ్చినప్పుడు వారికి ఎయిడ్సు ఉందని తెలుస్తుంది. అప్పుడు వారికి సర్జరీ చేయడం లేదు. స్పెసిఫిక్‌గా కొన్ని గవర్నమెంట్ హాస్పిటల్సును రికగ్నయిజ్ చేసి వారికి ఆపరేషన్సు చేయవలసిన అవసరం ఉంది. ప్రెగ్నెంట్ వుమెన్ మోర్‌దేన్ 1 పర్సెంట్‌లో ఎయిడ్సు ఉంది. వారికి ఆపరేషన్ చేయాలంటే డాక్టర్సు భయపడుతున్నారు. రికగ్నయిజ్ చేసిన క్లినిక్స్‌లో వారికి సిజేరియన్ చేసి బేబిని తీయాలి. లేదంటే బేబికి ఎయిడ్సు వచ్చే అవకాశం ఉంది. సిజేరియన్‌కు రు.25 వేలు ఖర్చు అవుతుంది. దానిని ఎంతమంది భరించగలరు? దీని గురించి గవర్నమెంట్ తప్పకుండా ఆలోచించాలి. మందులలో కూడా సబ్సిడీ ఇస్తే బాగుంటుంది. లేదంటే మందులు మధ్యలో మానివేసే అవకాశం ఉంటుంది. కౌన్సిలింగ్ చాలా ఇంపార్టెంట్. కౌన్సిలింగ్ సెంటర్సు చాలా తక్కువ ఉన్నాయి. కొన్ని

హాస్పిటల్సులో కౌన్సిలింగ్ సెంటర్సు పెట్టారు. కాని అవి సరిపోవు. అందుచేత take the maximum number of psychologists. They should be properly trained and then tested. ఎవరైనా పాసైతే వారికి ఆరు నెలలు ట్రెయినింగ్ ఇచ్చి కౌన్సిలర్స్‌గా వారిని తీసుకుంటే బాగుంటుంది. What is the role of the Government today? ఏమి చేస్తే ఎయిడ్స్ తగ్గుతుందో ప్రాపర్ ప్లాన్ చేశారు. కాని అది సరిపోదు. There should be a proper planning. There should be proper review as to how the programme is going on. ఇవన్నీ చెక్ చేయవలసిన అవసరం ఉంది. రెవ్యూ చేయకపోతే ప్లాన్ అంతా కరెక్ట్‌గా ఉండదు. సాంఘిక సంక్షేమ శాఖ , మానవ వనరుల అభివృద్ధి శాఖ, ఆరోగ్య మంత్రిత్వ శాఖ లు దీనిని పర్యవేక్షిస్తున్నాయి. స్పెషల్ సెల్ ఒకటి పెట్టారు. దానికి ప్రాజెక్ట్‌డైరెక్టర్ ఐఎఎస్‌ను పెట్టి పర్యవేక్షిస్తున్నారు. ఇన్ని ఉండికూడా ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. దీని విషయమై శ్రద్ధ తీసుకోకపోతే కొంత కాలం తరువాత మనం చాలా బాధ పడవలసి వస్తుంది. ఆఫ్రికాలో చాలా కంట్రీస్‌లో చాలా ఎక్కువగా ఎయిడ్స్ ఉంది. You take the life expectancy of African countries. ఆ దేశాలలో మధ్య వయస్సుగల వారు లేరు. 15 నుండి 20 సంవత్సరాల వయస్సు పిల్లలు, 50 నుండి 60 సంవత్సరాలు దాటిన జనాభా ఉన్నారు. ఆఫ్రికన్ కంట్రీలో అప్పట్లో బొత్సవానాలో లైఫ్ స్పాన్64 సంవత్సరాలుంటే ఇప్పుడు 34 సంవత్సరాలు ఉంది. అదే విధంగా లైఫ్ స్టాన్ రేటు 53 ఉంటే ఇప్పుడు 26, సౌత్ ఆఫ్రికాలో లైఫ్ స్పాన్ 63 ఉంటే ఇప్పుడు 19 సంవత్సరాలు, కెన్యాలో లైఫ్ స్పాన్ 55 సంవత్సరాలుంటే ఇప్పుడు 17 సంవత్సరాలకు వచ్చింది. మనం ఇండియాకూడా ఏదో ఒక రోజు ఆ విధంగా వెళ్లడానికి అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయి. మన దగ్గర ఒక వెపన్ ఉంది. దానిని సరిగా వాడుకుంటే ఎయిడ్సును తగ్గించగలము. బ్రెజిల్, థాయిల్యాండ్‌లలో కూడా ఎయిడ్సు ఎక్కువగా ఉంటే దానిని ఇప్పుడు చాలా సిస్టమాటిక్‌గా కంట్రోల్ చేసి మోర్‌దేన్ 2 శాతం నుండి లెస్ దేన్ 1 శాతానికి తెచ్చారు both Thailand and Brazil. Why not we think of those methods?

మ. 12.20

వీలైతే మన IAS Officers ని కాని మన కోర్ కమిటీ ఛైర్మన్‌ని కాని పంపించి ఎంబసీని కాంటాక్ట్ చేసి, స్టడీ చేసి బేసిక్ రియాలటీస్ తీసుకొని, వాటిని ఇంప్లిమెంట్ చేసి, సిస్టమ్యాటిక్‌గా చేస్తే డెఫినెట్‌గా ఎయిడ్స్ తగ్గడానికి అవకాశం ఉంటుంది. Finally, నేను ఏమంటానంటే, there should be a social approach; there should be an academic approach; there should be a scientific approach; there should be a political approach; there should be a philosophical approach and there should be a psychological approach. ఇవన్నీ మనకు కావాలనుకుంటే, మన దగ్గర ఒక మంచి ఆయుధం ఉంది. ఆ ఆయుధాన్ని మనం కరెక్ట్‌గా వాడుకున్నట్లయితే డెఫినెట్‌గా ఎయిడ్స్‌ని 0.5% కి తగ్గించడానికి అవకాశం ఉంటుంది. The name of that particular weapon is political will. ఆ విల్ మనందరిలో ఉంటే డెఫినెట్‌గా మనం తగ్గించగలుగుతాము. ఈ విషయంలో మా పార్టీ తరఫునుండి గవర్నమెంట్‌కి ఏ రకమైన సహాయం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ పొలిటికల్ విల్ మనందరిలో ఉంటే 0.5 %కు మనం తగ్గించుకోగలుగుతాము. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ప్రత్యేకంగా స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె.నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ఎయిడ్స్ మహమ్మారి గురించి ఇప్పటి దాకా మాట్లాడిన వక్తలతో నేను ఏకీభవిస్తున్నాను. ఎయిడ్స్ నివారణకు మనం అసెంబ్లీ ద్వారా ఇంత విపులంగా చర్చించి గ్రామగ్రామాన అందరూ వినే విధంగా ఎందుకంటే, అక్షరాస్యతను మనం ఇంకా నూటికి నూరు పాళ్లు సాధించలేదు కాబట్టి టి.వి ద్వారా ప్రతి గ్రామంలో అందరూ వినే విధంగా, అందరూ అర్థం చేసుకునే విధంగా వాళ్లు కూడా మన లాగే ఎయిడ్స్ గురించి మాట్లాడుకుని ఎయిడ్స్ లేకుండా వాళ్ల జీవితాలను కాపాడుకునే విధంగా ఈ చర్చను చేపట్టడం చాలా సంతోషకరమైన విషయం. హెచ్.ఐ.వి ఎయిడ్స్ అనేది ఒకే ఒక్క రోగమనే భావనలో అందరూ ఉన్నారు. ఇది ఒక్క రోగం మాత్రమే కాదు. శరీరంలో ఉన్నటువంటి చాలా అవయవాల ద్వారా వచ్చేటువంటి సంక్లిష్టమైన సిండ్రోం మాత్రమే. ఊపిరితిత్తుల ద్వారా గాని, స్కిన్ ద్వారా గాని ఇలా రకరకాల ఆర్గాన్స్ ద్వారా వస్తుంది. ఎయిడ్స్ అనేది డైరెక్ట్‌గా రాని పరిస్థితి కాబట్టి ఇక్కడున్న సభ్యులే కాకుండా మామూలు ప్రజలు కూడా ఇది ఒకే రకమైన రోగం అనే

భావానికి రావొద్దని మనవి చేస్తున్నాను.  అదే విధంగా ఎయిడ్స్ కంట్రోల్ వాళ్లు కూడా ప్రచారం చెయ్యాలని తెలియజేస్తున్నాను. వాస్తవాలు తెలియక చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎయిడ్స్ అనగానే చాలా మంది బయపడి పరిగెడుతున్నారు. హెచ్.ఐ.విలో రెండు రకాలని చాలా మందికి తెలుసు. హెచ్.ఐ.వి. 1, హెచ్.ఐ.వి.2 అని చాలా మందికి తెలుసు.  హెచ్.ఐ.వి పాజిటివ్ వచ్చిందంటే బయపడి  ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాని, ఎయిడ్స్ వచ్చిన తరువాత దాదాపు పదిహేను నుండి ఇరవై సంవత్సరాలు ఏ ఒక్క మందు తీసుకోకుండా బ్రతకగలిగే పరిస్థితులున్నాయి.  దీనిని గమనంలోకి తీసుకొని ప్రచారం చెయ్యవలసిన అవసరం ఉంది. ఎందుకంటే వాళ్లకు వాస్తవాలు తెలియక  ఆత్మహత్యలు చేసుకుంటుటే, వారి కుటుంబం వీధి పాలవుతున్నారు, వారు తలెత్తుకొని సమాజంలో బ్రతకలేకపోతున్నారు కాబట్టి  ఈ వాస్తవాలు ప్రచారం చెయ్యవలసిన అవసరం ఉంది. హెచ్.ఐ.వి.3 అని లేటస్ట్‌గా ఒకటి వచ్చింది.  1986లో ఎయిడ్స్‌కి వ్యతిరేకంగా మందులు తయరయ్యాయి.  డబ్బు లేని వాళ్లకు ఈ వ్యాధి రావడం మూలంగా  వారు  మందులు సరిగ్గా వాడకపోవడం వల్ల ఆ రెసిస్టెన్స్ పెరిగింది. ఎయిడ్స్ రెసిస్టెన్స్ వల్ల మూడవ రకం వచ్చింది. అది వస్తే,  మూడు నాలుగు నెలల్లో ఎయిడ్స్ వస్తుంది, అది చాలా త్వరగా స్ప్రెడ్ అవుతుంది దాని వల్ల ఆరోగ్యం క్షీణించి తొందరగా చనిపోయే ప్రమాదం ఉంది.  కాబట్టి హెచ్.ఐ.వి 3 మీద ప్రచారం చేసి, ట్రీట్‌మెంట్ పాయింట్ అఫ్ వ్యూలో ఎయిడ్స్ కంట్రోల్ వాళ్లు గాని ప్రభుత్వం వాళ్లు కాని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, అదే విధంగా దీనికి ప్రధానంగా ఉపాధి అవకాశాలు లేక ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతం నుండి అయితే బొంబాయి, పూణెకు బ్రతుకుతెరువు కోసం వెళ్తున్నారు.  హైదరాబాద్‌కి ఇళ్లలో కూలి పని చేసుకోవడం కోసం వస్తున్నారు. అలాంటి వాళ్లు అనుకోకుండా, ఇష్టలేకపోయినా సరే ఈ రకంగా బాధితులు కావలసి వస్తుంది.  కాబట్టి వాళ్లందరికీ ఉపాధి అవకాశాలు పెంచవలసిన అవసరం ఉంది.   బి.పి.ఎల్ క్రింద ఉన్నటువంటి కుటుంబాలను ఐడెంటిఫై చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలి.  ఈ దిశలో ప్రభుత్వం పయనం చేస్తే తప్ప పూర్తిగా ఎరాడికేట్ కాదు. కేంద్రప్రభుత్వం ద్వారా ఇంటర్నేషనల్ సొసైటీల ద్వారా వచ్చే  నిధులను పావర్టీని దూరం చేయడానికి ఖర్చుపెట్టాలని తెలియజేస్తున్నాను.  అదే విధంగా ప్రొఫెషనల్ ప్రాస్టిట్యూట్స్  మీద పోలీసు వాళ్లు యాక్షన్ తీసుకుంటున్నారు. హైదరాబాదులో కాని ఎక్కడైనా సరే వాళ్లందరినీ చెల్లాచెదరయ్యేలా పోలీసు వాళ్లు హ్యరాస్ చెయ్యడం వల్ల వాళ్ల కల్చర్ అపార్ట్‌మెంట్లకు విస్తరించింది.  మామూలుగా ఉన్నటువంటి సభ్యసమాజం కూడా అందులో బలి కావాలసి వస్తుంది.  కాబట్టి దీనిని పోలీస్ డిపార్ట్‌మెంట్ మానవతాదృక్పథంతో చూడాలి తప్ప క్రిమినల్స్ లాగా చూడకూడదని మనవి చేస్తున్నాను.  కాబట్టి దీనిని కూడా గమనంలోకి తీసుకోవాలి.  ఎయిడ్స్‌ని మనం ఏ రకంగా ఎదుర్కున్నా కూడా ట్రీట్‌మెంట్ పాయింట్ అఫ్ వ్యూలో  చాలా వెనుకబడిపోతున్నాము. ట్రీట్‌మెంట్ సెంటర్స్ మనకు చాలా తక్కువగా ఉన్నాయి.  ఉస్మానియా మొన్న లేటెస్ట్‌గా టి.బి హాస్పిటల్ దగ్గర ఒకటి పెట్టారు అది ఎన్.జి.ఓస్‌కి అప్పజెప్పారు, ఎన్.జి.ఓస్ కూడా వారికి అవగాహన ఉన్నా మానసికంగా సిద్ధంగా లేరు, బయపడుతూ దానిని చేస్తూ సాధ్యమైనంత వరకు డబ్బులు సంపాదించుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారు.   ఎయిడ్స్ ప్రాజెక్ట్ కోసం తిరిగి  తిరిగి రెండు రూపాయలు వెనుకేసుకుంటున్నారు తప్ప  మానవతాదృక్పథంతో ఉన్నవాళ్లు తగ్గిపోతున్నారు.  ఎయిడ్స్ కంట్రోలింగ్‌కు ఎవరికైతే అప్పజెప్పుతున్నారో వాళ్లకు సరైన పద్ధతిలో స్క్రీనింగ్ చెయ్యాలి.  ఆ స్క్రీనింగ్ చేసిన వాళ్లకే  మనం సెంటర్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా మనం ఎన్ని రకాలుగా ప్రచారం చేసినా కూడా దీనికి బడ్జెట్ మాత్రం పెంచడం లేదు. ప్రభుత్వ పరంగా కార్యక్రమాలు చెయ్యడం కోసం, ర్యాలీలు చెయ్యడం కోసం మీటింగ్‌ల కోసం  సినిమా యాక్టర్స్‌తో ప్రచారం చెయ్యడమే కాకుండా, రిహాబిలిటేషన్  సెంటర్స్‌ని ఏర్పాటు చేస్తే తప్ప ఎయిడ్స్‌ని కంట్రోల్‌చెయ్యలేము.  ఉదాహరణకు ఆరు నెలల క్రితం మెదక్ జిల్లాలో ఒక అతనికి ఎయిడ్స్ ఉందని  ఊరంతా వెలేస్తే ఒక మహిళ  వాటర్ ట్యాంక్‌లో పడి చపోవడం, రెండు,మూడు రోజుల తరువాత అందరూ వెళ్లి చూడడం జరిగింది. ఆ రకంగా మానసికంగా కసి పెరుగుతుంది. కాబట్టి మానవీయకోణంతో ఆలోచించాలి. అమెరికాలో, యూరప్‌లో వాళ్ల సమాజానికి అనుగుణంగా వాళ్ల ట్రీట్‌మెంట్  మొడాలిటీస్‌ని ఆ పద్ధతిని ఫాలో అయితే చాలా కష్టం. మన కల్చర్‌కి, మన సంస్కృతికి, అక్షరాస్యతకి, అవగాహనకి, తెలివితేటలకి అనుకూలంగా పద్ధతులు మార్చుకొని  దానికి అనుగుణంగా ఎయిడ్స్ ప్రచారం మనం చెయ్యగలిగితే  ఖచ్చితంగా మనం నిరోధించడానికి అవకాశం ఏర్పడుతుంది. దీనిని ఇలా

వదిలేస్తే ఏ ప్రపంచయుద్ధం అవసరం లేదు. రెండు ప్రపంచ యుద్ధాలు అయిపోయాయి, మూడు, నాలుగు ప్రపంచ యుద్ధాలు అవసరం లేదు. స్టాల్‌వార్స్ అవసరం లేదు, అణుబాంబులు తీసుకొచ్చి యుద్ధాలు చేయనవసరం లేదు. ఎయిడ్స్‌ను కంట్రోల్ చెయ్యకపోతే పిట్టల్లాగ వీళ్లు రాలిపోతారు. సత్యనారాయణ గారు చెప్పినట్లుగా 14 ఏళ్ల నుండి 39 ఏళ్ల వయస్సు గల యువకులు లేకుండా పోతారు, ముసలి వాళ్లు, చిన్నపిల్లలు ఎయిడ్స్‌తో బాధపడుతూ లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ తగ్గిపోయి జీవితంలో ఈ రకమైన సమస్యలు వస్తాయి. కాబట్టి ప్రొడక్షన్ తగ్గిపోతుంది. దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, గతప్రభుత్వంలో అసెంబ్లీలో కండోమ్స్ బెలూన్స్ లాగ పెడితే అందరూ నవ్వుకొని మెయిన్ గేటు నుండి రాకుండా ఇంకొక గేటు నుండి ఎం.ఎల్.ఏలు వచ్చారు. కాబట్టి దీనిని మానవీయ కోణంతో ఆలోచించి, ఏ రకంగా ఛేదించగలుగుతామో చూడాలి. కనీసం మన ఇంట్లోనైనా మన పిల్లలతో సెక్స్ గురించి మనం మాట్లాడగలిగే పరిస్థితి వచ్చినప్పుడే నూటికి నూరు పాళ్లు ఎయిడ్స్ నివారించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇప్పుడు కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముద్దులకు హద్దులు లేని పరిస్థితిలలో సెన్సార్ చెయ్యలేని పరిస్థితి ఉంది.

మ 12.30

కానీ దీనిలో మనకు చాలా దురదృష్టకరమైన పరిస్థితి ఏమంటే 1982 లో ఎయిడ్స్ వైరస్ మొదలైతే గ్లోబలైజేషన్ మన దగ్గర 10 సంవత్సరాలు లేటుగా మొదలైంది. నిజంగా ముందే మనకు గ్లోబలైజేషన్ వచ్చి ఉంటే తరువాత ఎయిడ్స్ వచ్చి ఉంటే ఖచ్చితంగా ప్రజలకు ఇంకా ముందుగానే ఈ విషయాలు తెలుసుకుని పది సంవతస్పరాల ముందే దీనిని అరికట్టే పరిస్థితి వచ్చేది. కాబట్టి దీనిని సెన్సిటివ్‌గా తీసుకోవలసినఅవసరం ఉంది. ఖచ్చితంగా టేకప్ చేయవలసినబాధ్యత ఉంది. కాబట్టి పోలీసు వారు కానీ, సినిమాఫీల్డ్ వారు కానీ ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా వీరందరి ద్వారా ఖచ్చితంగా ఒక నిర్దుష్టమైన ప్రణాళిక పెట్టవలసిన అవసరం ఉంది. రోజూ ప్రభుత్వం ద్వారా కానీ, ఎయిడ్స్ కంట్రోలు ద్వారా కానీ ఒక సెన్సిటైజ్డ్ ఖచ్చితమైన ప్లాన్ గా వ్యవహరించవలసిన పరిస్థితి ఉంది. డిసెంబర్ 1 వ తేదీన దీని పైన వరల్డ్ ఎయిడ్స్ డే క్రింద చక్కని ప్రోగ్రామ్ పెట్టుకున్నాము. కానీ ఇంకా గ్రామీణ ప్రాంతాలలో నూటికి అరవై డభై మంది మహిళలు చదువుకోని పరిస్థితి ఉంది. గ్రామాలలో ఆర్.ఎమ్.పిల యొక్క విలేజ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ యొక్క సేవలు తీసుకోవలసిన అవసరం ఉంది. వారి దగ్గరకు వచ్చే వారు తలదించుకుని వస్తున్నారో, తల ఎత్తుకుని వస్తున్నారో వారు గమనిస్తారు. వారి వారి బాధలు చెప్పుకోవడానికి మొదటిగా ఆర్.ఎమ్.పి డాక్టర్ల దగ్గరకు వచ్చి చెబుతున్నారు. మామూలుగా వారు రావడం లేదు. వారి యొక్క పర్మిషన్ తీసుకుని వారి ద్వారా రిపోర్టులు తీసుకుని ఆ రిపోర్టులు పి.హెచ్.సి లు, ఏరియా హాస్పిటల్స్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ద్వారా స్టేట్ గవర్నమెంట్ తీసుకుని వాటిని కరక్టుగా కౌన్సిలింగ్ తీసుకోవాలి. వలస పోయి వచ్చిన తరువాత ఎవరు ఉంటారో తెలుసుకుని చేస్తే బాగుంటుంది. వారిని కరక్టుగా మనం టేకప్ చేస్తే బాగుంటుంది. క్రింద విలేజ్ లెవల్లో, గ్రాస్ రూట్ లెవల్లో వార్డు మెంబర్స్ ఉంటారు. గ్రామపంచాయితీ ఆఫీస్ మీటింగ్‌లో, మండల పరిషత్తు మీటింగ్‌లలో మాట్లాడతారు కానీ గ్రామ పంచాయతీ మెంబర్స్ లో ఖచ్చితంగా చదువుకున్నా, చదువుకోకపోయినా వారందరూ కూడా ఎయిడ్స్ గురించి, ఎయిడ్స్ రాకుండా ఉండడం కోసం సంస్కృతి పరంగా వారు వెనుకడుగు వేయమంటే మన సంస్కృతి మనదే కానీ సెక్స్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది అని చెప్పగలిగినప్పుడే ఖచ్చితంగా ఎయిడ్స్‌ని కంట్రోలు చేయగలుగుతాము. కాబట్టి ఆర్.ఎమ్. పి డాక్టర్లను, విలేజ్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌ను ప్రభుత్వం వారి ద్వారా సేవలు తీసుకోవాలి. వారిని కూడా ఇన్వాల్వ్ చేసి గ్రామ గ్రామాల, వాడ వాడలా ఇంటింటికీ ఈ ప్రచారం పోయే విధంగా, ఎయిడ్స్‌ను కంట్రోలు చేసే విధంగా యాక్టివిటీస్ తీసుకోవాలి. దానికి బడ్జెట్ కూడా కేటాయించి, ఎయిడ్స్ కంట్రోల్‌ను అటానమస్ బాడీగా చేసి ఖచ్చితంగా సేవలు అందించే విధంగా కనీసం డివిజన్‌కు ఒక్కటైనా రీహాబిలిటేషన్ సెంటర్ పెట్టాలి. Atleast హైదారాబాదుకు 100 కి. మీటర్ల రేడియస్‌లో ప్రతి డివిజన్ హెడ్ క్వార్టర్‌కి ఒకటి, రెండు రీహాబిలిటేషన్ సెంటర్ పెట్టి రోగ పీడితులకు, బాధితులకు దీనిని ఖచ్చితంగా మనం మానవతా దృక్పధంతో చూస్తున్నాము , మీ బాధ్యతగా మిగతా వారిని రాకుండా చేయండి, వారి కుటుంబాలు నాశనం అయిపోతున్నాయి వారిని కాపాడవలసిన అవసరం ఉంది అనే

పద్ధతిలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆ విషయంలో ఇంకా చాలా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది అని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు):- అధ్యక్షా, ప్రపంచంలో మానవ జాతిని వేధిస్తున్న ప్రధానమైన సమస్య హెచ్.ఐ.వి ఎయిడ్స్ అన్నది అందరూ అంగీకరిస్తున్నారు. అయితే ఈ జబ్బును బాగుచేసుకునే మందును ఇంకా కనిపెట్టలేదు కాబట్టి ఈ జబ్బు రాకుండా నివారించడం ఎట్లా అని ప్రపంచ వ్యాప్తంగా మనం కాంపైన్ సాగిస్తున్నాము అంతవరకు మంచిదే. ప్రపంచ వ్యాప్తంగా నాలుగు కోట్ల పైగా వ్యాధి పీడితులు ఉన్నారు. మన దేశంలో 51 లక్షల మంది పైగా ఎయిడ్స్ వ్యాధిపీడితులు ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. ప్రత్యేకంగా మనం గమనించవలసిన ప్రమాదం కూడా ఏమంటే మొట్టమొదట ఈ వ్యాధి బాగా ఉద్రిక్తంగా ఉండే ఆఫ్రికా ఖండంలో తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అక్కడ పెరుగుదల రేటు తగ్గుతోంది. మన భారతదేశం లాంటి దేశాలలో పెరుగుదల రేటు ఎక్కువగా ఉంది. ఇది చాలా ఆందోళన కరంగా ఉంది. దీనిని అరికట్టలేకపోతే, పెరుగుదల రేటును నివారించలేకపోతే రేపు రాబోయే కాలంలో మహా ప్రమాదం. ఇప్పటి వరకు ఆంధ్ర ప్రదేశ్‌లో 5 లక్షల మంది పైన ఉన్నారని చెబుతున్నారు. ఇంకా ఈ గుర్తింపు సరైన పద్ధతిలో సర్వే జరగలేదని భావిస్తున్నాను. ఇంకా చాలా ఎక్కువ మంది ఉన్నారని భావిస్తున్నాను. చాలామంది గ్రాస్ రూట్ లెవల్లో చూస్తుంటే జ్వరమనో, ఇంకొకటనో వస్తుంటారు. టెస్ట్ చేసిన తరువాత అర్థం అవుతుంది. సోషల్ స్టిగ్మా ఉంటుంది. బయటకు చెప్పుకోలేని పరిస్థితులలో చాలా ఎక్కువ మంది మన రాష్ట్రంలో ఉన్నారని నేను భావిస్తున్నాను. దానిని శాస్త్రీయ పద్ధతిలో దానికి సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోలేకపోయాము. కాబట్టి ప్రభుత్వం చేయవలసిన పని ఎయిడ్స్ వ్యాధి పీడితులను ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం జనాభానంతా ఒక్కసారి సర్వే చేసి బయటకు తీసుకురావలసిన అవసరం ఉంది. ఇందులో చాలా ముఖ్యమైన అంశం తల్లిదండ్రులు చేసిన తప్పుకు పుట్టబోయే పిల్లలు బలవుతున్నారు. చాలామంది పిల్లలు ఈ వ్యాధితో పుట్టేవారు వారి జీవితాన్ని చూసినప్పుడు వారిని ఎవరూ తాకకుండా, దగ్గరకు రానివ్వకుండా చేసే పరిస్థితి సమాజంలో నెలకొంది. ఆ పిల్లల్లో ఆత్మవిశ్వాసం కలిగించడానికి యంత్రాంగం కానీ మన వైపు నుంచి చర్యలు కానీ లేవని భావిస్తున్నాను. చాలామంది పిల్లలు బలఫుతున్నారు. రఫ్ ఎస్టిమేషన్ ప్రకారం 5 లక్షల మంది పిల్లలు చనిపోతున్నారు. పిల్లలకు సంబంధం లేదు. వారి దోషం లేదు. అయినప్పటికి వారికి ఆ జబ్బు సోకి 5 లక్షల మంది చనిపోతున్నారని లెక్కలు చెబుతున్నాయి. అందుకోసం మనం అన్ని విషయాలలో సమగ్రంగా ప్రభుత్వం చిన్న పిల్లలకు సంబంధించిన జాగ్రత్తలు ఏ విధంగా తీసుకోవాలి, ఆ జబ్బు రాకుండా ఏమి చేయాలి, ఆ జబ్బు వచ్చిన తరువాత ఎట్లా కాపాడుకోవాలి, ఆ జబ్బును గుర్తించి ఏమి చర్యలు తీసుకోవాలి, జబ్బు వచ్చిన తరువాత బాగు చేయడానికి వారి జీవిత కాలాన్ని పెంచడానికి అన్ని కోణాల నుంచి ప్రభుత్వం చర్యలు ఉండాలని నేను భావిస్తున్నాను. ఇక్కడ మన ఆంధ్ర రాష్ట్రంలో ఈ జబ్బు వ్యాపించి ఉందని అందరూ అంగీకరిస్తున్నారు. నోట్ లో కూడా ఉంది. 88 శాతం ఈ వ్యాధి లైంగిక ప్రక్రియ ద్వారా వ్యాప్తినున్నదని చెబుతున్నారు. ఒక సర్వే ప్రకారం సెక్స్ వర్కర్స్ 19 శాతం. కర్నాటకతో పోల్చుకుంటే ఎక్కువ మన రాష్ట్రంలో ఉంది. మహారాష్ట్ర సంగతి తెలియదు. 19 శాతం సెక్స్ వర్కర్స్ హెచ్ఐవి పాజిటివ్ ఉందని సర్వే ద్వారా తెలుస్తున్నది. ఈ సర్వే కూడా శాస్త్రీయ పరంగా జరిగి ఉండదు. ఇంత కంటే ఎక్కువ ఉండవచ్చునని బయట అనుమానం ఉంది. ఈ రకంగా లైంగిక ప్రక్రియ వల్ల వ్యాపించిన జబ్బు అయినప్పుడు ఇంతమంది సెక్స్ వర్కర్స్ హెచ్ఐవి పాజిటివ్ ఉన్నప్పుడు ఆ పర్సెంటేజ్ ఆఫ్ వర్కర్స్‌ని గుర్తించడానికి, ఆ వర్కర్స్‌ని రీహాబిలిటేట్ చేయడానికి చర్యలు తీసుకోకపోతే, జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రభుత్వం చెప్పేది చెబుతుంది, క్రింది స్థాయిలో పెరిగేది పెరుగుతూ ఉంటుంది. ఈ విషయం ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచన చేయాలి.

హై రిస్క్ గ్రూపుగా ట్రక్ వర్కర్స్ ఉన్నారు. వారు అనేక రోజులపాటు పనిలో ఉంటారు కాబట్టి కుటుంబాలను వదిలి ఉంటారు కాబట్టి వారికి ఈ జబ్బు వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే హోటల్స్, రెస్టారెంట్స్ మైగ్రేటెడ్ లేబర్‌గా పని చేస్తుంటారు. వారికి ఈ పర్సెంటేజ్ ఆఫ్ హెచ్ఐవి పాజిటివ్ ఎక్కువగా ఉంది అని నోట్‌లో ఉంది. ఇటువంటి వర్కింగ్ గ్రూప్‌కు సంబంధించి మనం ఏమి చేయాలో ఆ రకంగా చేయాలి. కౌన్సిలింగ్ ఏమి చేయాలో, చెడు అలవాట్లు లేకుండా ఏమి చేయాలో లోతుగా

ఆలోచన చేయాలి. అలాగే ఎయిడ్స్ గ్రూప్స్ నోట్‌లో చెప్పినట్లుగా టార్గెట్‌గా పెట్టుకుని మనం వారిని ఎడ్యుకేట్ చేయడానికి చర్యలు తీసుకోవాలి.  నా ఉద్దేశ్యంలో సిలబస్‌లో భాగంగా చేసి 8, 9 తరగతుల నుంచి తీసుకుని గ్రాడ్యుయేషన్ వరకు ఎయిడ్స్ గురించిన అవేర్‌నెస్ తీసుకురావాలి.  సిలబస్‌లో ఉండాలి.  ఆ రకంగా మనం ఎడ్యుకేట్ చేసుకోవడానికే కాదు, మన పాప్యులేషన్‌ను, మన పిల్లలను ఎడ్యుకేట్ చేసుకోవడానికి ఉంటుంది కాబట్టి, చాలా ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి ఇది కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుంది.  చాలా బాధాకరమైన సంఘటన ఈ మధ్యకాలంలో చూశాము.  సానియామీర్జా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఖుష్‌బూ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది. వారు ఏమీ తప్పు చేయలేదు.  సేఫ్ సెక్స్ గురించి మాట్లాడారు.  ఈ రోజు అసెంబ్లీలో చర్చ చేస్తున్నాము.  సెలిబ్రిటీస్‌ను మనం ప్రొటెక్ట్ చేయలేకపోతే, వారిని కేసులు పెట్టి వేధించే పరిస్థితిలో ఉంటే న్యాయం జరగదు.  ఈ సెలిబ్రిటీస్‌ను ప్రభుత్వమే మొబిలైజ్ చేసి వారి ద్వారా స్టేట్‌మెంట్స్ ఇప్పించేలా ఈ ప్రభుత్వం చర్య తీసుకుని సమాజానికి మెసేజ్ అందించాలి.

మ.12.40

కొందరు ఛాందసవాదులు కావాలని ఎయిడ్స్‌పై ఓపెన్‌గా మాట్లాడేవారిని  ప్రజల దృష్టిలో ముద్దాయిలుగా నిలబెట్టే పరిస్థితి వుంది.  ఇది రహస్యంగా వుంచే విషయం కాదు.  రానురాను ఈ మహమ్మారి ప్రమాదం పెరుగుతోంది.  ప్రజలు దీన్నిగురించి ఓపెన్‌గా మాట్లాడుకునే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.  ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అటువంటి సెలెబ్రెటీస్ యిచ్చే స్టేట్‌మెంట్స్‌ను బలపరచాలని నేను భావిస్తున్నాను.  గ్రామ స్థాయిలో పంచాయత్ సెక్రటరీస్, హెల్త్ వర్కర్స్, సర్పంచ్‌లు మొదలగువారుంటారు.  వీరందరినీ ఇందులో యిన్‌వాల్వ్ చేయండి.  గ్రామంలో ఎంతమంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారో గమనించి , వారందరికీ ఎయిడ్స్ పరీక్షలు చేయించినట్లయితే హెచ్ఐవి, ఎయిడ్స్ లాంటి వ్యాధులు బయటపడతాయి.  యంపిటిసి లు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు వీరంతా గ్రాస్ రూట్స్‌లో వుండేవారు.  జబ్బు వచ్చాక బాధపడడం కాకుండా, రాకుండా నివారణ మార్గాలు చూడాలి.  ఈనాడు కోట్లకొలది యువత ఈ జబ్బుపాలయితే జాతీయ మానవ సంపద నాశనం అయ్యే పరిస్థితి వుంది.  అందువల్ల వ్యక్తిగతంగా కాకుండా, సామాజికపరమైన అంశంగా దీన్ని తీసుకోవాలని నేను కోరుతున్నాను.  చాలా బాధాకరమైన విషయం ఏమంటే ట్రీట్ చేయవలసిన  డాక్టర్లు కూడా  హెచ్ఐవి కేసులు తీసుకోవడం లేదు. వారి దగ్గర తగిన జాగ్రత్తచర్యలు తీసుకోవడానికి తగిన పరికరాలు లేవని, అందువల్ల తమకు కూడా ఎయిడ్స్ సోకుతుందని వారు భయపడుతున్నారు.  అందువల్ల డాక్టర్లకు అందుకు కావలసిన యిన్‌స్ట్రుమెంట్స్ యివ్వండి.  డాక్టర్స్ ఖచ్చితంగా రిస్క్ తీసుకోవలసి వుంటుంది.  అవసరమైతే వారికి ఎస్యూరెన్స్ యివ్వాలి.  ప్రొఫెషనల్ హజార్డ్స్ వారికి వస్తే , పేషెంట్స్‌ను ట్రీట్ చేయడం వల్ల వారికి ఆ జబ్బు వస్తే  వారిని ఆదుకోవడం కోసం ప్రభుత్వం కొంత డబ్బు యిన్స్యూర్ చేయాలి.  ఆ విధంగా ప్రభుత్వం ఎస్యూరెన్స్ యివ్వాలి.  సమాజం, డాక్టర్స్, వీరంతా ఎయిడ్స్ బాధితులను దూరంగా పెడితే ఎయిడ్స్ గురించి మనం ఎంతగా చెప్పినా ఏమి ప్రయోజనం?

ఒక కుటుంబంలో  ఎయిడ్స్ వ్యాధితో భర్త చనిపోగా, అతని భార్యను దూరంగా పెట్టి వేశారు. ఆమె అత్త చెబుతుంది ' ఆమెకు జబ్బు వుంది. ఎలా ఇంట్లో పెట్టుకుంటాము?  మేమంతా ఎలా బ్రతకాలి? ' అని.  భర్తకు ఆ వ్యాధి వున్నట్లు భార్యకు తెలియదు.  ఆమెను అటు పుట్టినింటివారు, యిటు మెట్టినింటివారు రానీయనందున ఆమె బలి కావలసివస్తోంది.  అటువంటి వారికి ప్రభుత్వం పునరావాసం కల్పించాలి.  అధ్యక్షా, ఒకటి రెండు సూచనలు చేసి ముగిస్తాను.  ఎయిడ్స్ గుర్తించడం కోసం రక్త పరీక్షలు నిర్వహించే సదుపాయం చాలా చోట్ల లేదు.  పాజిటివ్ కేసులు గుర్తించే ఫెసిలిటీస్ లేవు. అటువంటి సదుపాయాలను ఏర్పాటు చేయండి.  ఎయిడ్స్ కేసులను ఐడెంటిఫై చేసిన తరువాత వారికి ఒక వంక కౌన్సిలింగ్ యిస్తూ, మరొక వంక మందులు యిచ్చే ఫెసిలిటీ కల్పించండి.  ప్రస్తుతం మందులు ఉచితంగా యిచ్చే ఫెసిలిటీ లేదు.  ఈ బాధ్యతను టీచింగ్ హాస్పిటల్స్‌పై పెడతామని అంటున్నారు.  ఏరియా హాస్పిటల్స్ ద్వారా కూడా  ప్రభుత్వం ఈ వ్యాధిగ్రస్థులకు మందులను సబ్సిడీపై యివ్వాలి. సమాజపరంగా మనం ఈ ఖర్చును భరించాలి.

మైగ్రేషన్, అన్ఎంప్లాయ్మెంట్ ఈ రెండు ఈ సమస్యను మరింత పెంచుతున్నాయి. నేను ఈ శాసనసభలో ఎంతో ఆవేదనతో చెబుతున్నాను. నాలుగు రోజుల క్రితం టివి ఛానల్ ఒక విషయం ప్రచారం చేసింది. అది ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చి వుండవచ్చు. మేల్ సెక్స్ వర్కర్స్ కూడా సిటీస్లో తయారవుతున్నారని ఆ ఛానల్ పేర్కొంది. నిరుద్యోగ యువత ఈ విధంగా తయారవుతున్నారని చెప్పారు. అసెంబ్లీ, పబ్లిక్ గార్డెన్స్ రోడ్స్పై యిటువంటి వారు వున్నట్లుగా తెలిపారు. యువకులు ఆ మార్గాలు తొక్కకుండా ప్రభుత్వం అన్ఎంప్లాయ్మెంట్ రిలీఫ్ మెజర్స్ చేపట్టాలి. మైగ్రేషన్ను ఎవాయిడ్ చేయాలి. గ్రామీణ యువకులు మహరాష్ట్ర, తమిళనాడు మొదలైన రాష్ట్రాలకు పోకుండా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను కల్పించినట్లయితే యువత ఈ వ్యాధి బారిన పడకుండా వుంటారని మనవి చేస్తూ, ప్రభుత్వం చక్కగా ఆలోచించి సమగ్రమైన కృషిని చేయాలని మా పార్టీ తరఫున కోరుకుంటూ, ఎయిడ్స్ నిరోధానికి , ఎయిడ్స్ రోగులను ఆదుకోవడానికి ప్రభుత్వం చేపట్టే చర్యలను బలపరుస్తామని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా మానవాళి మనుగడకు ప్రమాదకారిగా మారిన ఎయిడ్స్ వ్యాధికి మందు లేని పరిస్థితి మనందరికీ తెలుసు. 2004 సంవత్సరంలో సేకరించిన లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 4 కోట్ల 20 లక్షల పైచిలుకు ఈ వ్యాధిగ్రస్థులు వుంటే, ఒక్క భారతదేశంలోనే 50 లక్షలకు పైగా ఈ వ్యాధి బారిన పడినవారు వున్నారు. దేశంలో వున్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల్లో 10 శాతం వరకు అంటే 5 లక్షల మంది ఆంధ్రప్రదేశ్లో వున్నారని లెక్కలు స్పష్టంగా చెబుతున్నాయి. ఈ వ్యాధి ప్రబలకుండా అరికట్టడం కోసం ప్రజలలో చైతన్యం తీసుకురావలసిన అవసరం ఎంతయినా వుంది. ఉదాహరణకు గత ఐదేళ్ల కాలంలో చూసినప్పుడు దక్షిణాఫ్రికాలో 4 శాతం నుండి 23 శాతానికి ఈ వ్యాధి ప్రబలింది. అంటే ఎంత విస్తృతంగా ఈ వ్యాధి ప్రబలిందనేది అర్థం అవుతుంది. ఆంధ్రప్రదేశ్లో ఒక శాతం మందికి ఈ వ్యాధి సోకింది. ఈ వ్యాధి ప్రబలడానికి కారణాలు దాంపత్యేతర సంబంధాలు, నిరోద్లు వాడడం సమగ్రంగా తెలియకపోవడం, జాతీయ రహదార్లలో లారీలు, యితర ట్రాన్స్పోర్ట్ వాహనాలు అధికంగా తిరగడం, వాహనదారులు కుటుంబానికి చాలా కాలంగా దూరంగా వుంటూ తమ శారీరక వాంఛలు తీర్చుకునేందుకు ఇతర మార్గాలను అనుసరించడం, జాతీయ రహదార్లపైన వుండే బడ్డీ కొట్లలోని మహిళలు వేరే జీవనోపాధి లేక వేశ్యా వృత్తిని అవలంబించడం, అక్కడున్న పేద కుటుంబాల వారు వేశ్యా గృహాలను నడపడం, యివన్నీ వుండడం ఎయిడ్స్, హెచ్ఐవి ప్రబలడానికి కారణంగా వుంది. అంతే కాకుండా గౌరవసభ్యులు ముందే చెప్పినట్లుగా వలసలు కూడా ఎయిడ్స్ ప్రబలడానికి ప్రధానకారణం . ఈనాడు చేయడానికి పనిలేక, తినడానికి తిండి లేక వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్లడం వల్ల వారు వ్యాధి బారిన పడడమే కాకుండా , ఆ వ్యాధి విస్తరణకు కూడా కారకులవుతున్నారు. అందువల్ల వలసలను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పేదల జీవనోపాధికి చర్యలు తీసుకొని వలసలను అరికట్టడం ద్వారా ఎయిడ్స్ను నిర్మూలించవచ్చునని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

జాతీయ రహదార్లపైన పోలీసులతో పెట్రోలింగ్ క్యాంప్స్ నిర్వహించినట్లయితే ఎయిడ్స్ నివారించడానికి అవకాశం వుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మన దేశ సంస్కృతీ సాంప్రదాయాలను చూసినప్పుడు , విలువలను చూసినప్పుడు అవి పక్కదారి పట్టాయి. దేశంలో పాశ్చాత్య సంస్కృతి రావడం వల్ల యువతలో అనేకమంది అడ్డదార్లు తొక్కుతున్నారు. అందువల్ల దేశ సంస్కృతీ సాంప్రదాయాలు, విలువలు మంటగలిసే పరిస్థితి ఏర్పడింది. టివిలోని వివిధ ఛానల్స్లో వచ్చే ప్రోగ్రామ్స్, సీరియల్స్ కుటుంబ సమేతంగా చూసే విధంగా వుండడం లేదు. సెక్స్ వైపు యువతను ప్రేరేపించే విధంగా కార్యక్రమాలు వుంటున్నాయి. సినిమాలు కూడా కుటుంబమంతా చూసే విధంగా రావడం లేదు. నీలి చిత్రాల వాల్పోస్టర్స్ ప్రధాన కూడళ్లలో మహిళలు తలలు దించుకునే విధంగా వుంటున్నాయి. వీటన్నింటివల్ల మన విలువలు మంటగలిసే ప్రమాదం వుంది. నీలి చిత్రాలు, టివి ప్రోగ్రామ్స్, మిడ్నైట్ షోస్, వీటన్నింటిని అరికట్టడానికి ప్రభుత్వం తప్పక చర్యలు తీసుకోవాలి. గతంలో కుటుంబసమేతంగా చూసే సినిమాలు, సందేశాత్మక సినిమాలు వచ్చేవి. ఈనాడు మంచి సినిమాలు రావడం లేదు.

విద్యార్థులు, యువత పక్కదారి పట్టే సినిమాలు వస్తున్నాయి. పబ్లిక్ చొరవ తీసుకోవడమే కాకుండా, సెన్సార్ వారు కూడా సెక్స్‌కు సంబంధించిన సీన్స్ వుంటే వాటిని కట్ చేయాలి.
ను.12.50

అదే విధంగా ప్రభుత్వం ఒక నెల రోజుల పాటు " **ఆశ** " అనే ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించింది. అయితే ఈ కార్యక్రమం కేవలం పట్టణాల్లో పై పై సదస్సులకే పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాలకు ఈ కార్యక్రమాలను తీసుకుని వెళ్లలేకపోయారు. కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇటువంటి సదస్సులు నిర్వహించి, ఏయిడ్స్ వ్యాధి నిరోధకానికి తీసుకోవలసిన చర్యల గురించి తెలియచెప్పవలసిన అవసరం ఉంది. ఈ సదస్సుల్లో కూడా ఏయిడ్స్ వ్యాధి రాకుండా ఏ రకంగా జాగ్రత్తలు తీసుకోవాలో, వ్యాధి నిరోధకాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చారే తప్ప, అసలు ఈ వ్యాధి సమాజంలో ప్రబలడానికి గల కారణాల గురించి లోతుగా చర్చించలేదు. ఈనాడు మన సమాజంలో గౌరవ మర్యాదలు మంట కలిసిపోతున్నాయి. అది కూడా ఏయిడ్స్ వ్యాధి ప్రబలడానికి కారణమవుతున్నది. కాబట్టి అవగాహన సదస్సుల్లో ఒక ప్రక్క ఏయిడ్స్ వ్యాధి గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడంతోపాటు, మరో ప్రక్క నైతిక విలువలు, గౌరవ మర్యాదల గురించి ముఖ్యంగా రాబోయే తరానికి వివరించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మన సమాజం ప్రతి స్త్రీని తల్లిగానో, చెల్లిగానో భావించే సమాజం మనది. కాబట్టి అటువంటి మానవ గౌరవ, మర్యాదలు, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ వ్యాధి నివారణ గురించి గ్రామ పంచాయితీలోని వార్డు స్థాయి నుండి పార్లమెంట్ వరకు ఏయిడ్స్ నివారణకు సంబంధించిన కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి గాను ఒక నిర్దిష్టమైన ప్రణాళికను ఈ ప్రభుత్వం చేపట్టాలి.

ఏయిడ్స్ వ్యాధి నివారణకు మందులు లేవని మనకందరికీ తెలుసు. అయితే ఈ వ్యాధి ఈనాడు ఎంత స్పీడుగా సమాజంలోకి దూసుకుని వస్తున్నదో కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ఎందుకంటే ఈ వ్యాధిని కనుక అరికట్టలేకపోతే, దేశపు అభివృద్ధికి కూడా అది ప్రమాదకారిగా తయారవుతుందని గుర్తించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఏయిడ్స్ అనేది కేవలం ఆరోగ్య సమస్యే కాదు, అది అభివృద్ధికి కూడా సమస్యే అని గుర్తించి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఏయిడ్స్ నిరోధక కార్యక్రమం విజయవంతం కావాలన్నా, గ్రామీణ ప్రాంతాల్లో సదస్సులు పెట్టాలన్నా, ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలన్నా, నిధుల లభ్యత చాలా అవసరం. కాబట్టి నిధులు కేటాయించడమే కాకుండా, దానికి కావలసిన తగిన సిబ్బందిని నియమించవలసిన అవసరం కూడా ఉంది.

అయితే ఈ కార్యక్రమాలను కేవలం ప్రభుత్వమే కాకుండా, స్వచ్ఛందసంస్థలు, ప్రజా ప్రతినిధులు,అన్ని వర్గాల ప్రజలు కూడా పాల్గొని, రాబోయే తరాలకు, ఏయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం తీసుకునే ఆ రకమైన చర్యలకు, కార్యక్రమాలకు సిపిఐ పార్టీ తరఫున సహాయ సహకారాలు అందచేస్తామని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, హెచ్ఐవి ఏయిడ్స్ సంక్షోభం ప్రపంచంలోనే అతి పెద్ద సంక్షోభంగా ఈ రోజు యునైటెడ్ నేషన్స్‌కు చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర స్థాయిలో ఈ వ్యాధి బారిన పడిన ఖండం దక్షిణాఫ్రికా అయితే, దురదృష్టవశాత్తు మన దేశం రెండవ స్థానం వహించింది. ప్రపంచంలో ప్రతి రోజు 14 వేల మంది కొత్తగా ఈ వ్యాధికి గురవుతున్నట్లుగా ప్రపంచ

ఆరోగ్య సంస్థ యొక్క రిపోర్టులు తెలియచేస్తున్నాయి. అందులో కూడా ప్రతి ఆరు సెకండ్లకు ఒక కొత్త వ్యక్తి హెచ్ఐవి ఏయిడ్స్ వ్యాధికి గురవుతున్నట్లుగా మన ముందు రిపోర్టులున్నాయి. అందులో కూడా దేశ పునర్నిర్మాణానికి తోడ్పడే 15-29 సంవత్సరాల యువతలో 50 శాతం ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అదే విధంగా 14నుండి 49 సంవత్సరాల వయస్సులో గల వారు సుమారు 90 శాతం ఉన్నారు. ఈ రోజున దక్షిణాఫ్రికాలో సహజ మరణాల కంటే హెచ్ఐవి వ్యాధి సోకి మరణిస్తున్న వారి సంఖ్యే ఎక్కువగా ఉన్నది. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. దక్షిణాఫ్రికాలోని ఈ భయంకర పరిస్థితి గురించి మనం సమగ్రంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది, ఎందుకంటే మన దేశం రెండవ స్థానంలో ఉంది కాబట్టి. ఇప్పటి వరకు ప్రపంచంలో 4 కోట్ల 20 లక్షల మంది ఏయిడ్స్ రోగులు ఉంటే, మన దేశంలో 41 లక్షల మంది అంటే ప్రపంచానికి సంబంధించి తొమ్మిది శాతం భారతదేశంలోనే ఉన్నారు. ఒక్క 2003వ సంవత్సరంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఏయిడ్స్ సోకిన వారు 30 లక్షల మంది చనిపోయారని రిపోర్టు మన దగ్గర ఉంది. ప్రపంచంలోనే భారతదేశంలో ఎక్కువగా ఉంటే, అందులో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తర్వాత, రెండవ అత్యంత ప్రమాదకారి రాష్ట్రంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించడం పట్ల మనమంతా ఆందోళన చెందవలసిన అవసరం ఎంతైనా ఉంది. మన రాష్ట్రానికి సంబంధించి ఆలోచిస్తే, చాలా మందికి ఏయిడ్స్ వ్యాధి సోకిన విషయం కూడా తెలియదు. చాలా మంది పరీక్షలు చేయించుకోరు. ఒకవేళ పరీక్షలు చేయించుకుని, నెగిటివ్ అని వచ్చినా, సామాజిక భద్రత లేని కారణంగా పైకి చెప్పుకోలేని పరిస్థితిలో చాలా మంది ఉన్నారు. 1986వ సంవత్సరంలో మన రాష్ట్రంలో మొట్టమొదటి ఏయిడ్స్ రోగిని కనుక్కోవడం జరిగింది. దీనికి సంబంధించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ప్రపంచంలోని మానవవనరులకే ఈ వ్యాధి పెద్ద డేంజర్‌గా తయారయింది. దానిని మనం గుర్తించవలసిన అవసరం ఉంది. అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో మన రాష్ట్ర ప్రభుత్వం యువతను ప్రోత్సహిస్తున్న తరుణంలో ఈ విధంగా ఏయిడ్స్ బారిన పడి యువత నిర్వీర్యం కావడం అభివృద్ధికి గొడ్డలిపెట్టు కాగలదు. దాంతో రాష్ట్ర స్థూల ఆదాయ ఉత్పత్తి కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

మన రాష్ట్రానికి సంబంధించి రిహాబిలిటేషన్ సెంటర్లు చాలా పెడుతున్నాము. అయితే ముఖ్యంగా వ్యభిచార కూపంలోకి పేద మహిళలు లాగబడకుండా చూడాలి. అలా లాగే సంస్థలపై, వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే వ్యభిచార కూపంలోకి లాగబడిన పేద మహిళలను కూడా ఆదుకోవలసిన అవసరం ఉంది.

హెచ్ఐవి ఏయిడ్స్ సోకిన వారిని టివిలు, పత్రికలు ద్వారా ఇంటర్వ్యూలు చేస్తూ, వారికి కల్పించబడిన రిహాబిలిటేషన్ మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఆ ఇంటర్వ్యూల్లో రోగులు ఏమి చెపుతున్నారంటే, మేము బాగా ఉన్నాము, బాగా పనిచేసుకుంటున్నాము, మాకు ఎటువంటి ప్రమాదం లేదు, చాలా హాయిగా ఉంటున్నామని చెప్పిస్తున్నారు. ఏయిడ్స్ సోకిన వారిని హీరోలుగా టి.వి.లు చూపిస్తున్నాయి. రిహాబిలిటేషన్ సెంటర్లో మేము పనులు చేసుకుంటున్నాము, సమాజం మమ్మల్ని యాక్సెప్ట్ చేసిందని చెపుతూ హీరోలుగా చూపిస్తున్నారు, ఎలా అయితే ఈ రోజున నేరస్థుల్ని హీరోలుగా టి.వి.లో చూపిస్తున్నారో. ఆ రకంగా కాకుండా, భవిష్యత్తులో ఈ వ్యాధి బారిన పడకుండా ఏ విధంగా యువత నడుచుకోవాలో వాళ్ల చేత సందేశాలు ఇప్పించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఆలోచించమని కోరుతున్నాను.

అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఏయిడ్స్ నివారణ కొరకు ఎంతో ఖర్చు పెడుతున్నాము. అయితే ఈ ఖర్చులో కూడా అవకతవకలు జరగకుండా చూడాలి. కొన్ని చోట్ల నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. కొన్ని ఎన్.జి.ఓ.లకు ఏయిడ్స్ ఏయిడ్ (aid ) గా మారింది. కాబట్టి దీని మీద కూడా దృష్టి కేంద్రీకరించాలి. ప్రభుత్వం ఎంతో కష్టపడి ఈ కార్యక్రమానికి నిధులు కేటాయిస్తున్నది. దానిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత అన్ని వర్గాల ప్రజల మీద కూడా ఉంది.

అదే విధంగా ఏయిడ్స్ నివారణకు దోహదపడే స్వచ్ఛంద సంస్థల్లో కాని, ప్రభుత్వ కార్యాలయాల్లో కాని పనిచేసే వర్కర్లను ముఖ్యంగా మహిళల్ని చాలా చిన్న చూపు చూస్తున్నారు. ఆ విధంగా కాకుండా సమాజ సేవలో పాలుపంచుకుంటున్న ఇటువంటి

ప్రభుత్వ అధికారులకు , మహిళలకు వారికి దక్కవలసిన  గౌరవం దక్కే విధంగా చర్యతీసుకోవాలని చెప్పి నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను.
మ.1.00

ఇటీవల ప్రభుత్వం తీసుకున్న 'ఆశ' కార్యక్రమం మీరు అనుకున్నంతగా జరగడం లేదు.  ఏవో పేపర్సు మీద లెక్కలే తప్ప. దాని ద్వారా నిరాశే మిగిలింది.  నా నియోజకవర్గంలో 4 నుంచి 5 లక్షల మంది జనాభా ఉన్నారు.  ఏవో ఒకటి రెండు కార్యక్రమాలు తీసుకున్నామే తప్ప 'ఆశ' కి సంబంధించి, హైదరాబాదు నగరంలో అధికారులతో నేను సంప్రదించి, నేను పూర్తిగా ఇన్‌వాల్వు అవుతాను, బస్తీ బస్తీలో తిరుగుదాము అన్నాను.  నా నియోజకవర్గంలో అంబర్‌పేట వంటి చోట్ల పాద యాత్ర ఉంది.  లెజిస్లేటర్స్ ఫోరమ్ ఉంది.  ఎయిడ్స్‌కి సంబంధించి ఆ ఫోరమ్ తీసుకోవడం జరిగింది.  దాని ద్వారా కార్యక్రమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉంది.  యాక్టివేట్ చేయాల్సిన అవసరం ఉంది.  నా నియోజకవర్గాన్ని టార్గెట్ చేసి, ప్రజలను చైతన్యవంతుల్ని చేసే కార్యక్రమాలను రూపొందించాలి.  ఎందుకంటే నేను శాసనసభ్యుడినై రెండు సంవత్సరాలు కావస్తోంది.  ఇంతకు ముందు జరిగిన రెండు 'ఆశ' కార్యక్రమాలలో 30 మంది ఒకసారి, 30 మంది మరోసారి పాల్గొన్నారే తప్ప, ఆ రెండు కార్యక్రమాలు మినహా మరే రకమైన ప్రచార కార్యక్రమం చేయలేదు.  మిగతా నియోజక వర్గాల మాట ఎట్లా ఉందో నాకు తెలియదు కానీ, నేను అధికారులతో మాట్లాడినప్పటికీ ఆ కార్యక్రమాలు చేపట్టలేదు.  కాగితాల మీద మాత్రం ఇన్ని గ్రామాలు తిరిగాము, ఇన్ని చోట్ల ప్రజలను చైతన్యవంతుల్ని చేశాము అని ప్రచారం ఉందే తప్ప ప్రాక్టికల్‌గా ఫీల్డు మీద హెచ్‌ఐవి ఎయిడ్స్ గురించి ప్రజలను చైతన్యవంతుల్ని చేసే కార్యక్రమాలు అంత ఉత్సాహకరంగా ఏమీ లేవు.

ఈ సందర్భంగా మరో విషయం.  అశ్లీలమైన యాక్టివిటీస్, పోస్టర్సు, సినిమాల ద్వారా జరుగుతున్నది ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పారు.  దానిని అరికట్టవలసిన అవసరం ఉంది.  ఈ ఎయిడ్స్‌కి సంబంధించిన కార్యక్రమాలు ఎన్నికైన ప్రజాప్రతినిధులు, కార్పొరేషను స్థాయిలో కౌన్సిలర్సు గాని, సర్పంచి స్థాయిలో గాని, శాసన సభ్యులు గాని, మంత్రులు గాని అందరూ ఇన్‌వాల్వు కావలసిన అవసరం ఉంది.  ఎయిడ్స్‌కి సంబంధించి ఒక ఉద్యమంలాగా మనం తీసుకురావలసిన అవసరం ఉంది.  ఈ విషయంలో నిర్మాణాత్మకంగా రాజకీయాలకు అతీతంగా విద్యా సంస్థలను, ఉద్యోగస్థులను, ప్రజాప్రతినిధులను అందరిని అన్ని రకాలుగా భాగస్వాములను చేయాలి.  దీనికి సంబంధించి గతంలో లెజిస్లేటర్సు ఫోరమ్‌లో ముఖ్యమంత్రి గారు చెప్పారు.  సినిమా పోస్టర్సు అన్నింటిలో ఎయిడ్స్ నివారణకు సంబంధించిన ఒక నినాదం ఉండాలని , ఆ విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.  ఆ రకంగా అవకాశం ఉన్న ప్రతి చోట ప్రచార కార్యక్రమం ఉధృతంగా చేయాలి.  ఆ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది.  ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ఆ విధంగా పరిరక్షించవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ  ఎం.వి. రమణారావు (కూచినపూడి) :  అధ్యక్షా, ఈ రోజు ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్న అతి భయంకరమైన ఎయిడ్స్ వ్యాధిని గురించి శాసనసభలో చర్చించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు గౌరవ స్పీకరు గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అధ్యక్షా, ఈ ఎయిడ్స్ ఖండాంతరాలు దాటి, ప్రపంచ మానవాళిని వణికిస్తున్న విషయం మనకు తెలుసు. ప్రప్రథమంగా దక్షిణ ఆఫ్రికాలో వచ్చిన ఈ వ్యాధి ఈ వేళ మొత్తం ప్రపంచానికే వ్యాపించి, మన భారత దేశం అందులో రెండవ స్థానంలో ఉండి, అందులో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండవ స్థానం నుంచి మొదటి స్థానానికి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ దశలో మనం ఈ వ్యాధి గురించి, దాని నివారణ గురించి ప్రతి ఒక్కరం ఆలోచించాలని, తగిన విధంగా చర్యలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైనదని, మనందరకూ తెలుసు.

వైద్య పరంగా గాని, సాంకేతిక పరంగా గాని, మానవ మేథకు అనుగుణంగా గాని మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. భూమి నుంచి మానవుడు చంద్రమండలానికి వెళ్లగలిగే సాంకేతిక పరిజ్ఞానాన్ని సంతరించుకున్నాడు . పూర్వం కేన్సరు, మశూచి వంటి కొన్ని రకాలైన వ్యాధులకు నివారణ లేకపోయినా, కాలక్రమేణా వాటి నివారణోపాయాలను కనుక్కున్నప్పటికీ, మానవాళిని పట్టి పీడిస్తున్న ఇటువంటి ఎయిడ్స్ నిర్మూలనకు సంబంధించి ఈ రోజు వరకూ సరైన స్థాయిలో అభివృద్ధిని సాధించలేకపోయామన్నది ఆలోచించాల్సిన విషయం. ఇలాంటి పరిస్థితులలో వైద్య పరంగా నిర్మూలన కాని ఈ వ్యాధిని నిర్మూలించడానికి సామాజికంగా, మానవాళిని చైతన్యపరచి చేయాల్సిన అవసరం ఉంది. ఈ వ్యాధి బారిన పడుతున్న వర్గాన్ని చూస్తే సుమారు 15 నుంచి 40 సంవత్సరాల యుక్త వయసు ఉన్న యువకులు ఈ వ్యాధి బారిన పడి, సహజంగా వారి స్థాయిలో ఉద్యోగపరంగా గాని, ఆర్థిక పరంగా గాని, ఉత్పాదకత విషయంలో గాని, కుటుంబాలకు ఆధారంగా ఉండవలసిన వాళ్లు ఈ వ్యాధి కారణంగా భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారు. ఇది ఆయా కుటుంబాల వారికి, ఆయా ప్రాంతాల వారికి కూడా బాధాకరమైన విషయం. ఇలాంటి పరిస్థితులలో ఈ వ్యాధిని నివారించుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్ర శ్రేయస్సు గురించి, రాష్ట్రాభివృద్ధి గురించి నిరంతరం కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు రాష్ట్రాభివృద్ధికి ఏ విధంగా పాటుపడుతున్నారో, ఈ వ్యాధి బారిన పడిన బాధితుల విషయంలో కూడా అంతగా ఆలోచించ వలసిన అవసరం ఉంది. వైద్యులుగా వారు ఆలోచన చేసి, ప్రజలను చైతన్యవంతుల్ని చేయడమే ఏకైక మార్గం. ఈ వ్యాధినుంచి అందరినీ కాపాడటానికి గ్రామ స్థాయి నుంచి పై స్థాయి వరకూ కొన్ని కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. అందులో తప్పనిసరిగా అన్ని వర్గాల పెద్దలను, మత పెద్దలను, ప్రజాప్రతినిధులను, ఎన్‌జీవో లను అందరినీ ఇన్‌వాల్వు చేసే ఆలోచనతో లెజిస్లేటర్సు ఫోరమ్ ఏర్పాటు చేయడం, దాని ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. అందులో భాగంగా 1-7-2005 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకూ గతంలో ప్రభుత్వం అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలు జరపడమే చూశాము తప్ప, ప్రజారోగ్యానికి సంబంధించి, ప్రత్యేకించి ఒక అంశంపై ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందంటే అది గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి సారథ్యంలోనే జరిగిందని చెప్పాలి. 'ఆశ' అనే కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి వారిని చైతన్యవంతుల్ని చేసే విషయంలో ఆ కార్యక్రమం సక్సెస్‌ఫుల్ అయినప్పటికీ నిరంతరం ఆ కార్యక్రమాన్ని కంటిన్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఇది వైద్య రంగానికి సంబంధించిన అంశం కాబట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలి. ఏ ఏ పద్ధతులలో చేయాలనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. 'ఆశ' కార్యక్రమం ద్వారా కొంతవరకూ ఈ అంశాన్ని గ్రామ స్థాయికి తీసుకువెళ్లి, ఎయిడ్స్ గురించిన కార్యక్రమాలు నిరంతరం జరపాల్సిన అవసరం ఉంది.

మరొక విషయం. సహజంగా ఎవరూ కూడా తెలిసి తప్పులు చెయ్యరు. నిప్పు కాలుతుందని తెలిసి ఎవరూ పట్టుకోడానికి ప్రయత్నించరు. కాని తప్పనిసరి పరిస్థితులలో కొన్ని కొన్ని సందర్భాలలో తెలిసి గాని, తెలియక గాని కొన్ని పొరబాట్లు చెయ్యడం మానవ నైజం. సహజమైన వీక్‌నెస్‌ల వల్ల కొన్ని తప్పులు చేస్తారు. ఎయిడ్స్ ఎలా సంక్రమిస్తుందో పెద్దలు చెప్పారు. దాదాపు 90 శాతం సెక్సువల్ ట్రాన్సాక్షన్సు వల్ల అయితే, ఇంజెక్షన్లు, రక్త మార్పిడి వంటి వాటి వల్ల కొంత కలుగుతుందని చెప్పారు. సెక్సువల్ ట్రాన్సాక్షన్సు విషయంలో సహజంగా మానవుని వీక్‌నెస్, నైజం వల్ల జరిగే పొరబాట్ల వల్ల, తొందరపాటుతనం వల్ల జరుగుతాయి. ఇలాంటివి జరిగే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే కొన్ని వ్యాధుల నివారణ చేయవచ్చునని వైద్యపరంగా తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ సహజంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ ఎయిడ్స్ బారిన పడిన వారిని చిన్న చూపు చూసే పరిస్థితి సమాజంలో ఉంది. కావాలని ఎవ్వరూ ఈ వ్యాధిని తెచ్చుకోరు. పొరబాటుగా ఈ వ్యాధిని పడిన వారిని ప్రేమతో అభిమానించి, సాటి మానవులుగా మనోధైర్యం అతడికి కలుగజేస్తే కొంతవరకూ ఆయుఃప్రమాణాన్ని వారు పెంచుకునే అవకాశం ఉంటుంది. ఈ రోజున ఎయిడ్స్ బారిన పడిన వాళ్లు గ్రామ ప్రాంతాలలో వైద్యపరంగా తీసుకునే చర్యల వల్ల, సమాజంలో లభిస్తున్న ఆదరణ వల్ల తమ జీవిత కాలాన్ని పెంచుకునే అవకాశం ఉంటుంది. సాటి మానవుడిగా సమాజంలో ఈ ఎయిడ్స్ బారిన పడిన వారిని ప్రేమతో ఆదరించి, అభిమానించి నైతిక మద్ధతు తెలియజేస్తే ఎంతో కొంత మానవాళికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని తెలియజేస్తున్నాను.

మ.1.10

అట్లాగే మనం ఏ విషయంపైన అయినా చాలా ఓపెన్‌గా మాట్లాడుకుంటాము. అదే విధంగా ఎయిడ్స్‌కు సంబంధించిన అంశంపై గ్రామ స్థాయిలో కాని, పట్టణ స్థాయిలో కాని స్పష్టంగా చర్చించుకునే సందర్భాలు చాలా తక్కువగా వుంటున్నాయి. ఒక సినిమా రిలీజ్ అయితే ఆ సినామా బాగుందనో, లేదనో మనం బహిరంగంగా చర్చించి మాట్లాడు కుంటుంటాము. అదే విధంగా ఎయిడ్స్‌కు సంబంధించిన విషయాలను – ఈ వ్యాధి ఏ విధంగా సంక్రమిస్తుంది, ఏ విధంగా దాని నుంచి బయట పడాలి, అసలు ఈ వ్యాధి సోకకుండా వుండాలంటే ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనేటటువంటి విషయాలను – సిగ్గు విడిచి నిస్సంకోచంగా గ్రామ స్థాయిలో కాని, పట్టణ స్థాయిలో కాని, యువకులు కాని, పెద్దలు కాని, స్పష్టంగా మాట్లాడుకోవాలి. అప్పుడే వారిలో ఒక అవగాహన కలుగుతుంది. ఆ విధంగా ప్రజలను మోటివేట్ చేయాలి.

ఇప్పుడు ' ఆశ ' అనే కార్యక్రమాన్ని తీసుకున్నాము . మరొక సందర్భంలో మరొక కార్యక్రమం, ఇంకొక సందర్భంలో ఇంకొక కార్యక్రమం. ఈ విధంగా నిరంతరంగా ప్రభుత్వం తరపున కార్యక్రమాలను చేసుకుంటూ పోతే ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహనను కల్పించిన వారం అవుతాము కాబట్టి ఈ అంశాలను అన్నిటినీ పరిగణనలోకి తీసుకుని తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఈ ఎయిడ్స్ సబ్జక్ట్ మీద మాట్లాడడానికి, చర్చించడానికి ఒక అవకాశం కల్పించారు కాబట్టి తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

•శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, ' ఎయిడ్స్ ' వ్యాధిపై అవగాహనను ప్రజలలో పెంపొందించేందుకు తగిన కార్యక్రమాలను చేపడుతున్నందుకు, ' ఎయిడ్స్ ' వ్యాధి నివారణ పై ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నందుకు, ' ఆశ ' అనే కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరుస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ' ఎయిడ్స్ ' బారిన పడిన వారిని ఇంకా రీహాబిలిటేట్ చేయవలసిన అవసరం వుంది. వారిని ఇంకా ఎక్కువగా ఆదుకోవలసిన అవసరం వుంది. ఇంతకు ముందు పెద్దలు చాలా మంది చెప్పారు. సెలబ్రిటీస్‌ను తీసుకొచ్చి వారితో మాట్లాడించి **AIDS PATIENTS** ను కాపాడతాము అనే భావనను బాగా కల్పించవలసిన అవసరం కూడా వుంది.

అంతర్జాతీయ సంస్థల నుంచి కాని, భారత ప్రభుత్వం నుంచి కాని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని విడుదలయ్యే నిధులు సద్వినియోగమయ్యేటట్లు చేయాలి. ఎన్.జి.ఓ.లను ఇంకొంచం యాక్టివ్ చేయాలి. ' సేఫ్ సెక్స్ ' మీద బాగా పబ్లిసిటీ ఇవ్వాలి. బి.బి.సి.లో ఒక క్లిపింగ్ చూస్తే అందులో చెబుతున్నారు. ఇంగ్లాడ్ లాంటి అడ్వాన్స్డ్ కంట్రీస్‌లో తల్లులు స్కూల్‌కు వెళ్లే కొడుకు టిఫిన్ బాక్స్‌తో పాటు ఒక ' కండోమ్ ' వుంచుతున్నారట. మన పురాణాలలో దుష్యంతుడు శకుంతల అనుకోని పరిస్థితులలో కలిసినపుడు భరతుడు పుట్టినట్లుగా అన్‌వాంటెడ్, అన్ ఫెయిర్, అన్ ఎవాయిడబుల్ సెక్స్‌లో పాల్గొనే పరిస్థితి వచ్చినపుడు ఉపయోగపడుతుందని ఆ విధంగా ఇంగ్లాండులో చేస్తున్నారట. ఇక్కడ మన దగ్గర కూడా అటువంటి చర్యలు తీసుకోవాలి.

ఇక మిస్–యూజ్ ఆఫ్ ఫండ్స్‌ను అరికట్టాలి. ఆ ఫండ్స్ ఎక్కడ నుంచి వచ్చినా వాటిని ' ఎయిడ్స్ ' పీడిత ప్రాంతాలకూ, ఆసుపత్రులకూ అందేలా చర్యలు తీసుకోవాలి. మా మెట్‌పల్లి విషయము డా. ఐ.వి.సుబ్బారావు గారితో ' ఎయిడ్స్ ' క్లినిక్స్ గురించి చెప్పాను. ఎందుకంటే, మావాళ్లు ముంబయ్ పోతారు, అక్కడ నుంచి దుబాయ్ పోయి, దుబాయ్ నుంచి

• An asterisk before the name indicates confirmation by the Member

ఇక్కడకొస్తాడు.  ' ఎయిడ్స్ ' వ్యాధి ఎక్కడైతే ఎక్కువగా వుందో, అక్కడ క్లినిక్స్ లేవు, వ్యాధి లేని చోట్ల క్లినిక్స్ వున్నాయి కాబట్టి వ్యాధి ఎక్కువగా, ప్రబలంగా వున్న చోట్ల క్లినిక్‌లను ఏర్పాటు చేయాలి.  అసలు ప్రివెన్షన్ లేనట్లయితే మనం ఎంత చెప్పినా ఉపయోగం వుండదు.  కాబట్టి ' ఎయిడ్స్ 'ను ప్రివెంట్ చేయడానికి, ఈ రోగంతో పీడింపబడుతున్న వారిని రీహాబిలిటేట్ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ, వ్యాధిగ్రస్తులనందరినీ కాపాడాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Ms. CHRISTINE LAZARES (Nominated): Sir, According to the UN AIDS Report, China and India are sitting on a time-BOMB - HIV AIDS.  Here, our former speakers have all confirmed all information here, but  I would like to look at three issues.  One is the Youth.  Statistics say, 89% actually affected are amongst the economic and productive between age group of 18 - 40.  This is very alarming when we look at growth of this HIV AIDS in our State and in our country.  Looking around the cities in most of the major cities where young people work, they  face 'high risk'.  I believe that in the BPOs the corporates/MNCs  need to have Counselling Centres.  Speaker Sir, 50% of these people between the age group of 18 - 40 are also women who face the brunt.  Here I would like to mention that women are dying of cervical and breast cancer,  we know that cervical cancer is curable and  can be treated immediately.  Together with testing for HIV AID  more needs are to be taken up for women. We have the media that needs to play the pro-active role particularly with hardline advertising.  We need to use hardline advertising, and I would like to send a pamphlet for the APSACs to use. Information is important.  I request you to please look into this and do the needful.

The other point is Faith based Organizations.  We had seminar on Faith based Organisations through the MLAs' Forum and all elders from  various other Faith based groups have come together to take up this challenge.  The Organizations within the Church in particular have taken up care and concerned project and more can be accomplished.

I have been to program in World Vision Organisation.  The World Vision Organisation had a meeting with people  suffering from AIDs,  whole families are living outside in segregation.  This is social stigma.  such segregation is not something that we should allow.  There are a whole settlement in Chandrababu Nagar somewhere in Moulali and where more than 200 families were affected and I found these families are without shelter, without food and without money.  I believe our Government should provide them with all the facilities like Ration, Housing, Pension and Education for children.

Another very important issue is Commercial Sex Workers.  I think we have to look what their needs if we honestly want to change their trade. The Government must give them some encouragement.  They need roof over their heads.  They need ration cards in their name. Their children have to go to schools.  How are we going to change their situation?  May be it is the oldest profession

in the world, but we need to make a difference and I am sure this House will take some action towards welfare of commercial sex workers.

I would like to request the Chief Minister to make a State Policy. Every woman below the poverty line must be tested, not only for AIDS but for cervical cancer and breast cancer so that we can protect our women in our State who are the basis of our families, our homes and each one of us.

Thank you very much.

మ. 1.20

శ్రీ కె. రోశయ్య :– అధ్యక్షా, 'ఎయిడ్స్' ప్రాణాంతకమైన వ్యాధి. ఈ ప్రమాధభరితమైన వ్యాధి నివారణ కోసం తీసుకొన్న, తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఆలోచనలు ఈ శాసనసభ ద్వారా వినాలన్న ఆలోచనతో, ఈ సమస్యను శాసనసభ ముందు ప్రస్తావించడం జరిగింది. గత శాసనసభ సమావేశాల్లోనే సభ్యుల ఆలోచనలను విని, ప్రభుత్వం, తాను చెప్పిన కార్యక్రమాలు అమలు పరచడానికి ప్రయత్నం చేశాము. ఈ రోజు ఈ అంశంపై డా.శైలజానాథ్ గారు, డా.సత్యానారాయణమూర్తి, డా. నగేష్, గఫూర్ గారు, పాయం వెంకటేశ్వర్లు గారు, కిషన్ రెడ్డిగారు, రమణారావు గారు, కొమిరెడ్డి రాములుగారు, క్రిస్టినే లజరస్ గారు మాట్లాడడం జరిగింది. చాలా మంది సభ్యులు ఇంకా మాట్లాడాలన్న ఆలోచన కలిగి ఉన్నా రు. ప్రధానంగా ఈ 'ఎయిడ్స్' వ్యాధి మన దేశాన్ని గజ గజ వణికిస్తోంది. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిలో మొన్నటి వరకు మన రాష్ట్రం రెండవస్థానంలోఉన్నది. ఇప్పుడు మొదటి స్థానంలోకి వెళుతున్నామేమో అనే అనుమానం కలుగుతోంది. ఈ వ్యాధికి గురైతే, కొంత కాలం బ్రతుకుతామేమో కానీ మందు మాత్రం నేటి వరకు లేదు. నవారణే మార్గమని అందరూ అంగీకరిస్తున్నారు. ప్రపంచంలోని సంపన్న దేశాలు ఈ వ్యాధిపై రిసర్చ్ చేస్తున్నప్పటికి, నివారణకు సంబంధించిన వ్యాక్సీన్‌ని కనుక్కోలేక పోయారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. మన రాష్ట్రంలో ఈ వ్యాధి రెండు శాతం కి రావడమంటే.... ఇంతకు ముందు డా. సత్యనారాయణ గారు చెప్పినట్లు, ఒక శాతమైతే నేషనల్ కలామెటీగా భావించాలని, దానికి రెట్టింపు అయితే, దాని తీవ్రత గురించి ప్రత్యేకంగా చెప్పక్కరలేదని చెప్పారు. నేను రెండు ఉదాహరణలు చెపుతాను. థాయిల్యాండ్ దేశంలో, తొలుత రెండు శాతం ప్రజానీకం గత పది సంవత్సరాల నుండి ఈ వ్యాధి సోకి బాధపడుతుంటే, ప్రజలను వారు చైతన్యం చేశారు. ప్రొడక్టీవ్ గ్రూప్‌లో ఉన్న వారికి మంచి సూచనలు ఇచ్చి, కండోమ్ వాడకాన్ని గురించి చెప్పి, ఆ దేశంలో నేటికి వ్యాధి పెరగకుండా తగు నివారణ చర్యలు చేపట్టి చేసుకోగల్గుతున్నారు. ఆ విధంగా కంటెంట్ చేయగలిగారు. కానీ, సౌత్ ఆఫ్రికా దేశంలో 1993-95 మధ్య కాలంలో హెచ్.ఐ.వి. వ్యాప్తి నాలుగు శాతంగా ఉండేది. వారి అజాగ్రత్త వల్ల, నిర్లక్ష్యం వల్ల, 5 సంవత్సరాల కాలంలో అంటే 1998వ సంవత్సరం వచ్చే నాటికి 23శాతానికి పెరిగింది. ఈ రెండు ఉదాహరణలను మనస్సులో పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధి రాకుండా కంటెంట్ చేయడానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో పూర్తిగా కంటెంట్ చేయగల్గుతామని మేము అనడం లేదు. 1993వ సంవత్సరంలో నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో తొలి సారిగా డైరెక్టర్, ఎయిడ్స్ కంట్రోల్ పోస్టుని క్రియేట్ చేయడం జరిగింది. ఈ విషయానికి, ఆ విధంగా ప్రాధాన్యం ఇచ్చి అన్ని చర్యలు తీసుకొంటున్నాము. అప్పటి నుండి ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వాల వారు సకల చర్యలు తీసుకొంటున్నారు. అయినప్పటికి, ఇంకా సంబంధిత సమాచారం క్రింది స్థాయి ప్రజలకు చేరుకొనే పరిస్థితి లేదు. మా చిన్నప్పుడు మలేరియా వ్యాధి వస్తే చనిపోతాడని చెప్పేవారు. తరువాత వైద్య శాస్త్రంలో వచ్చిన పరిణామాల వల్ల, ప్రాపర్ ట్రీట్‌మెంట్ చేయడం వల్ల మలేరియాకు మందు క నుగొని ప్రస్తుతం మరణాలు రాకుండా చూస్తున్నారు. నేటికి ఏజన్సీ ప్రాంతాల్లోని వారికి సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మలేరియాకి గురై చనిపోతున్న సంఘటనలు అక్కడక్కడ వింటున్నాము. మలేరియా దోమల వల్ల వ్యాప్తి చెందుతుంది. వీటి నివారణకు, ప్రజలను చైతన్య పరుస్తున్నా, కొంత మంది చెవికెక్కడం లేదు. అలాగే, హెచ్.ఐ.వి. గురించి, రేడియోల్లో, టి.వి.ల్లో పత్రికల ద్వారా, కళా జాతరల ద్వారా, ప్రసంగాల ద్వారా,

సెమినార్ల ద్వారా ఎన్నో విధాలుగా ప్రచారం చేస్తున్నా, మారుమూల గ్రామాలకు ఈ ప్రచార సారాంశం వెళ్లే పరిస్థితి లేదన్న మాటతో నేనూ అంగీకరిస్తున్నాను. మన రాష్ట్రంలో నాలుగు లక్షల 80 వేల నుండి 5 లక్షల వరకు ఈ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని చెప్పారు. ఆ సమాచారంతో ప్రభుత్వం కూడా ఏకీభవిస్తోంది. బ్లడ్ స్యాంపుల్ తీసుకొన్నప్పుడు హెచ్.ఐ.వి. పాజిటీవ్‌గా వచ్చిన వారిని మాత్రమే లెక్కలో తీసుకొంటున్నాము. ప్రభుత్వ వైద్య శాలల్లో హెచ్చుగా కనపడుతున్న సమస్య. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లిన రోగులు, వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగినప్పటికీ లో లోపల కుమిలిపోవడం, కుటుంబ సభ్యులకు చెప్పకుండా దాచిపెట్టుకొవడం చేస్తున్నారు. వ్యాధి సోకిందని తెలియకుండా ఏదో జ్వరం వస్తోందని భావించి ఉంటుంటారు. ఇది కరక్టు కాదు. ఇటువంటివి మన రాష్ట్రాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ ఎయిడ్స్ వ్యాధి తీవ్రత కోస్తా జిల్లాల్లో ఎక్కువగా ఉంది. ప్రకాశం జిల్లాలో మరీ ఎక్కువగా ఉంది. డిసెంబరు ఒకటవ తేదీన 'ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం' ప్రపంచ మంతా జరుగుతుంది. మన దేశంలో కూడా ప్రధానమంత్రి గారు, సోనియాగాంధీ గారు, దేశంలోని అన్ని ప్రాంతాల్లోని నాయకులు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తిరుపతి వెళ్లి, దేవుని దర్శనం కూడా చేసుకోకుండా 'ఎయిడ్స్' వ్యాధి గురించి హెచ్.ఐ.వి. కి సంబంధించి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రకాశం జిల్లాలో ఎయిడ్స్ విస్తృతంగా, ప్రమాధ భరితంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో సదస్సు జరిపి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీ సుబ్బారావు గారి సూచనల మేరకు, ఎయిడ్స్ కంట్రోల్ డైరెక్టర్, శ్రీమతి ద మయంతి గారు, జిల్లా యంత్రాంగం, ప్రొడక్టీవ్ ఏజ్‌లో ఉన్న వారు, విద్యార్థులు, మధ్య వయస్సు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, వారిచే మరో 40 మందికి చెప్పించి ప్రచారం చేసుకోవాలని చెప్పడం జరిగింది. అప్పడప్పుడు ఉత్తరాలు దేవుని పేరుతో వస్తుంటాయి. దేవుని పేరుతో మీరు 5 గురికి ఉత్తరాలు వ్రాయండి, లేకపోతే ప్రమాదం ఏర్పతుంది అని వ్రాస్తు ఉంటారు. ఇది ఎంత వరకు సాధ్యమైందో నాకు తెలియదు కానీ, అదే విశ్వాసంతో కొంత మంది ఆ లేఖలను చదివిన వారు, వారి 5గురు స్నేహితులకు కార్డులు వ్రాస్తుంటారు. ఈ ఎయిడ్స్ వ ల్ల కలిగే నష్టాన్ని తెలియబరుస్తూ, అలాగే లేఖలు వ్రాస్తే కూడా ప్రచారం బాగా జరుగుతుందని మనవి చేస్తున్నాను.

మ.1.30

అధ్యక్షా, దీనికి పెద్ద ఎత్తున ప్రచారం జరగాలి. నివారణ కోసం ప్రయత్నం జరగాలి. కొంతమంది అసలు సెక్సును గురించి మాట్లాడటానికి వెనుకాడుతున్నారు. కాని నిశ్శబ్ద వాతావరణంలో ఉండి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడం వాంఛనీయం కాదని, నిపుణులు, పెద్దలు చెబుతున్నారు. నిశ్శబ్దాన్ని ఛేదించండి. తండ్రి కొడుకుతో అవసరమైన సమయంలో సూచన చేసి, జాగ్రత్తగా ఉండమనే మాట చెప్పాలి. అలాగే బంధువులు గాని, స్నేహితులతో గాని దీనిని గురించి ఈ ముంచుకు వస్తున్న ప్రమాదం గురించి చెప్పి, నివారణ మార్గాలు చెప్పాలి.

అధ్యక్షా, నాకు చాలా సంతోషం . అనేక స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాలను తమ భుజానికి ఎత్తుకుని పని చేస్తున్నాయి. మీకు తెలుసు, బిల్‌గేట్సు ఫౌండేషను ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ కంట్రోల్ చేయడానికి వాళ్లు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. డబ్బు ఖర్చు పెట్టడమే కాకుండా ప్రచారం చేస్తున్నారు. అలాగే హీరోస్ ప్రాజెక్టు అనే హాలీవుడ్‌లో ఉండే రిచర్డ్ గేర్ అనే ఆయన కూడా ప్రపంచమంతా తిరుగుతున్నారు. మన హైదరాబాదు కూడా వచ్చారు. వారు ఈ ప్రచారం తరపున పెద్ద పెద్ద ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆ ప్రదర్శనలో ప్రముఖ సినీనటులు చిరంజీవి, కమలహాసన్, నాగార్జున, వెంకటేశ్ ఇలాంటి వారందరూ వచ్చారు. అధ్యక్షా, మొన్న ప్రకాశం జిల్లాలో దీనిని గురించి స్టాల్స్ పెట్టినపుడు ఆ రోజున రాజశేఖర్, జీవిత వంటి నటీనటులు, ప్రముఖ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ వంటి ఎంతో మంది వచ్చారు. నేను మనవి చేసేది, ఒకటే. ప్రతి రాజకీయ పార్టీ కూడా రాజకీయ కార్యక్రమాలు రాజకీయంగా ప్రజలను చైతన్యపరచే విధంగా చెయ్యడమే కాకుండా, రాజకీయంగా ప్రజల మద్దతును కూడగట్టుకునే ప్రయత్నానికి తోడు ఎయిడ్స్ ప్రమాదం, దానిని ఎలా అరికట్టాలో అలా కాకపోతే సమాజం మునిగిపోతుందనే మాట ప్రతి రాజకీయ పార్టీ చెప్పడానికి సిద్ధం కావాలని కోరుతున్నాను . సాధ్యమైనంత వరకూ

ఇక్కడ ఉన్నటువంటి ప్రముఖ సభలలో స్థానిక సంస్థలతో మాట్లాడి, సందేహాలు తీర్చి ప్రజలకు హెచ్చరిక చేసి, వారికి చైతన్యం కలిగించి, ఈ ప్రమాదం నుంచి మనవి మనం రక్షించుకోవాలన్న మాట నేను మనవి చేస్తున్నాను.

కాలక్రమంలో చూస్తే ఒకనాడు ఈ దేశంలో ప్లేగు, కలరా వస్తే, గ్రామాలకు గ్రామాలు సర్వనాశనం అయ్యేవి. మందూ మాకు లేకుండా ఉండేవి. వైద్య రంగంలో కొనసాగిన పరిశోధనల వల్లగానీ, కలిగిన ఫలితాల వల్ల మనం ఆ ప్రమాదం నుంచి జయించ గలిగాము. ఒకప్పుడు భార్యకు క్షయ వస్తే, భర్త తాకని రోజులలో ఉండేవారు నాకు తెలుసు. ఇంట్లోకి రానిచ్చే వారు కాదు. ఇంటి బయటే ఉంచే వాళ్లు. కాని ఈ రోజు క్షయ వ్యాధి ఒక సాధారణ వ్యాధిగా, ఏ తలనొప్పో, జ్వరంగా ట్రీట్ చేస్తున్నారు. మనలో కలిసి వారుంటున్నారు. దీనిని కంటైన్ చేసుకోగలుగుతున్నాం . ఈ ప్రమాదం నుంచి ప్రజానీకాన్ని రక్షించుకుంటున్నాము. అలాగే కుష్ఠు వ్యాధి . ఒక నాడు ఈ వ్యాధి సోకిన వారు అత్యంత దయనీయమైన పరిస్థితులలో వీధులలో ఉండేవారు. నేడు ఆ సంఖ్య క్రమక్రమంగా తగ్గింది. కుష్ఠు వ్యాధి రహిత సమాజాన్ని మనం త్వరలోనే మనం చూసేటువంటి అదృష్టం మనం చూడగలుగుతామని మనవి చేస్తున్నాను. తర్వాత పోలియో. ఒకనాడు పోలియో వ్యాధిగ్రస్తులు ఎందరో ఉండేవారు. ఈ రోజు పోలియో రహిత సమాజం దాదాపుగా ఏర్పడింది. ఇంకా ఎక్కడైనా వాళ్లు ఉన్నారంటే, వారు వేళ్ల మీద లెక్కించే వారున్నారు. వారు కూడా తల్లిదండ్రుల అజాగ్రత్త వల్ల పిల్లలకు పోలియో డోసు ఇప్పించనందు వల్ల వస్తుంది తప్ప, ఆ వ్యాధిని కంటైన్ చేసుకోగలుగుతున్నాం. అలాగే అనేక రకాలుగా మనం సక్సీడ్ అవుతున్నాము. అయితే ఎ మేటర్ ఆఫ్ టైమ్. ఈవాళ ఉన్నటువంటి ఎయిడ్స్ వ్యాధికి సంబంధించిన ఒక నాడు కంటైన్ చేసుకోవడం, నివారణ చేసుకోవడం వంటి యోగ్యత ఏర్పడుతుందని ఆశ ఉన్నప్పటికీ కూడా ఈ రోజు తీసుకోవలసిన జాగ్రత్తలలో ఏ మాత్రం అశ్రద్ధ ఉండకూడదని ప్రభుత్వ ధ్యేయం.

అధ్యక్షా, ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు, అలాగే సేవా సంస్థల తోడ్పాటుతో అన్ని రాజకీయ పార్టీల తోడ్పాటుతో దేశ స్థాయిలో పార్లమెంటేరియన్సు అందరూ ఒక ఫోరమ్‌గా ఏర్పడి, దీనిని ప్రధానమైన విషయంగా తీసుకుని, అన్ని రాష్ట్రాలకు తిరుగుతున్నారు. మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు చొరవ తీసుకుని, లెజిస్లేటర్సు ఫోరమ్‌ను ఏర్పాటు చేసి, ఒక సమావేశం ఏర్పాటు చేసి, పార్టీలతో నిమిత్తం లేకుండా ఒక ఫోరం ఏర్పాటు చేసి దాని ద్వారా మనం ప్రయత్నం చేసున్నాము. మీడియా ఫోరం అది. మీడియా అలాగే Both print and electronic media are playing a very significant role in this matter. వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ల తోడ్పాటు, ప్రెస్ ఎకాడమీ, అలాగే పెద్దల తోడ్పాటు, మేనేజ్‌మెంటు తోడ్పాటు తీసుకుని ఒక ఎఫెక్టివ్ మీడియా ఫోరంను ఏర్పాటు చేసుకున్నాము. వారు ఇప్పటి వరకూ 22 జిల్లాలలో రిసోర్సు పర్సన్సును తయారు చేయడానికి 1248 మందిని ట్రెయిన్ చేశారు. త్వరలో డౌన్ డిస్ట్రిక్ట్సులో కూడా వెళ్లాలి. అంటే మండలాలలో రీజియన్సు ప్రాంతాలకు కూడా వెళ్లాలని ప్రయత్నం చేస్తున్నారు. అలాగే హీరోస్ ప్రాజెక్టు . అది 22 అక్టోబరులో మన హైదరాబాదులో ఒక పెద్ద వ్యవహారం జరిగింది. అలాగే కార్పొరేట్ రంగంలో పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు కూడా ఈ ప్రమాదం గురించి వారి వారి పరిశ్రమలలో పని చేస్తున్న పారిశ్రామికులకు గాని, మిగిలిన వారికి గాని తటస్థించే వారి నందరినీ చైతన్యపరచడానికి శ్రద్ధ చూపుతున్నారు. ఇది ఆశాజనకమైన మాట.

ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ మిత్రులు కిషన్ రెడ్డి గారు చెప్పారు. 'ఆశ' ప్రారంభం బాగానే ఉంది. ఇంకా బాగా ఎఫెక్టివ్‌గా ఉండాలని అన్నారు. చాలా సంతోషం. 1-7-05 నుంచి 31-7-05 వరకూ ఈ సంవత్సరంలో నెల రోజులు ఈ 'ఆశ' కార్యక్రమాన్ని ప్రతి మండల స్థాయిలో ఉన్న 1570 పిహెచ్‌సిల వరకూ ఈ కార్యక్రమాలను తీసుకువెళ్లి ఏజెన్సీ ప్రాంతంలో చైతన్యం కలిగించడానికి ప్రయత్నం జరిగింది. అలాగే 34,106 గ్రామ సభలు జరిగాయి. ఇవి చాలు అని కాదు. గ్రామ సభలు జరిగినంత మాత్రాన ఆ ఊరిలో ప్రతి ఒక్కరూ ఆ సభకు హాజరై, అర్థం చేసుకుని, చైతన్యవంతం అయ్యారని, ఏదో మాటలు చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. ప్రభుత్వం ' ఆశ' కార్యక్రమాన్ని ఏ మాత్రం చేస్తుందని, యాక్టివిటీ మీకు ఇచ్చిన నోట్‌లో ఉంది. If it is repetition forgive me. నేను కొన్ని మాటలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. 34,106 గ్రామాలలో

సభలు చేశాము. 1,12,78,334 మంది హాజరు అయినట్లు ప్రభుత్వ సమాచారం. పెద్ద సంఖ్యలో 9,272 కళా జాతర్లు కూడా జరిగాయి. ప్రచార రథాలు ఏర్పాటు చేసి, 284 మండలాల్లో రథాలు వెళ్లి, ప్రచారం చేయడానికి ప్రయత్నించాము. అలాగే, రేపు ఫిబ్రవరి 6 నుంచి ఒక నెల రోజులు ఈ 'ఆశ' ప్రోగ్రాములు రాష్ట్రంలో ఎఫెక్టివ్‌గా నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నాము. దానికి మీ అందరి సహకారం కావాలని కోరుతున్నాము. ప్రభుత్వం చేసే కృషితో బాటు మీ మద్దతు, తోడ్పాటు ఉన్నపుడే కార్యక్రమం జయప్రదం అవుతుంది తప్ప, ఒంటరిగా మేమేదో చేస్తున్నామని పెడితే సరిపోతుందని నేను అనుకోవడం లేదు. ఒక విషయం ఏమిటంటే, ఈ ప్రమాదాన్ని చదువరులందరు కూడా అర్థం చేసుకున్నారు. మనం ఇంకా చదువులో వెనకబడి ఉన్నాము. అందువల్ల చదువులో వెనకబడిన మన రాష్ట్రంలో ఎఫెక్టివ్‌గా పని చెయ్యాలి . రాజకీయ పార్టీలు అందరూ కలిసి విడివిడిగా కూడా మిగిలిన చోట్ల విభేదించుకోవడు ఫరవాలేదు కాని, ఈ సమస్యపై భేదాభిప్రాయాలకు తావు లేదు. వారు, మేము అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. నేను ఇప్పుడు చెప్పేది, ఒకటే. ఒకవేలితో ఏదైనా బలంగా పట్టుకోవడం జరగదు. కాని చేతికి ఉన్న ఐదు వేళ్లతో ఒక పట్టు పడితే బలంగా పట్టుకోగలుగుతాము. అలాగే అందరం కలిసి, ఈ రాక్షస హెచ్ఐవి ఎయిడ్సును మన రాష్ట్రంలో ముందు నివారణ చేసి, రాబోయే కాలంలో తరిమివేసి, ఈ రాష్ట్రంలో నీకు చోటు లేదని, మనం ఒక మంచి వాతావరణాన్ని కల్పించడానికి ప్రయత్నం చేద్దాం. ఆ ప్రయత్నానికి శాసన సభ్యులు అందరూ కూడా తోడ్పాటు ఇవ్వాలని మరీ మరీ వినయపూర్వకంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Wednesday, the 07th December, 2005.

(The House then adjourned at 1.40 p.m. to meet again at 8.30 a.m. tomorrow i.e. on Wednesday, the 07th December, 2005)